ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 795

గురువారం 2 మే 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## చెన్నైపై పంజాబ్ పంజా




అదరగొట్టిన రొసో, బెయిర్‌స్టో

తిప్పేసిన బ్రార్, చాహర్

7 వికెట్లతో పంజాబ్ గెలుపు 7

# రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

## రాజ్యాంగాన్నిమార్చేందుకు వ్యూహాలు



హిందూదేశంగా మార్చాలన్నదే ఆర్ఎస్ఎస్ విధానం

మెజార్టీ తాతప్రయం అందులో భాగమే

వాజయ్‌పేయ్ హయాంలోన వెంకటాచలయ్య కమిషన్

తనను బెదరించడానరికే ఆగమేఘాల మీద కేసులు

మీడియా సమావేశంలో సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు

భాజపా కుట్రను తిప్పి కొట్టేందుకు కచ్చితంగా పోరాడుతానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తాము రిజర్వేషన్లు పెంచాలని భావిస్తుంటే.. భాజపా రిజర్వేషన్లు తొలగించాలని చూస్తోందని సిఎం ధ్వజమెత్తారు. ఈ ఎన్నికలు రాజ్యాంగాన్ని మార్చాలా? మార్చకూడదా? అనే అంశంపై మాత్రమే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈసారి భాజపాకు వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడతాయి. రిజర్వేషన్లు పెంచాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండని పిలుపునిచ్చారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

హైదరాబాద్, మే 1 : రాజ్యాంగంపై సమీక్షించాలని 2000 సంవత్సరంలో వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు ఓ గెజిట్ ఇచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు రాష్ట్రపతి కే.ఆర్.నారాయణన్ ప్రసంగం ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. రాష్ట్రపతి ప్రసంగం సారాంశంలో రిజర్వేషన్ల రద్దు గురించి ఉంది. దీనిపై ఆధారాలతో సహా నేను వాదిస్తున్నానని వెల్లడించారు. మూడింట రెండొంతులు మెజారిటీ వస్తే

మిగతా 2 లో



# కేసీఆర్ ప్రచారంపై 48 గంటల నిషేధం

## ఎన్నికల సంఘం ఉత్తర్వులు

కాంగ్రెస్ ఫిర్యాదు నేపథ్యంలో చర్యలు

గత నెల సిరిసిల్లలో ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేసిన కేసీఆర్

ఆ వ్యాఖ్యలు అవమానకరమన్న ఈసీ

మోదీ మతవిద్వేష వ్యాఖ్యలు, రేవంత్ బూతులు ఈసీకి వినపడవా?

తీవ్రంగా ఖండించిన కేటీఆర్, హరీశ్

హైదరాబాద్, మే 1 : ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై ఎన్నికల సంఘం (ఈసీ) చర్యలు చేపట్టింది. ఆయన ఎన్నికల ప్రచారంపై 48 గంటల పాటు నిషేధం విధించింది. బుధవారం రాత్రి 8 గంటల నుంచి శుక్రవారం

## నా కనుగుడ్లు పీకేస్తా..పేగులు మెడలో వేసుకుంటానన్న రేవంత్‌పై ఎందుకు నిషేధం పెట్టలే?

ఈ దుష్టపాలనలో రైతులు చస్తున్నరు: కేసీఆర్

మానుకోటలో బస్సుయాత్ర, కార్నర్ మీటింగ్ 2



## 400 సీట్లలో హైదరాబాద్ కమలం ఉండాలి

### ఆయన పాలన నుంచి హైదరాబాద్‌కు విముక్తి..



హిందువులు, ముస్లింలు బీజేపీని గెలిపించాలి

పాతబస్తీ రోడ్‌షోలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా

హాజరైన రాజాసింగ్



హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, మే 1 : హైదరాబాద్ లోక్‌సభ నియోజవర్గంలో ఈసారి రజాకార్ల ప్రతినిధిని ఓడించాలని, బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కోరారు. 40 ఏళ్లుగా హైదరాబాద్ నుంచి పార్లమెంటులో రజాకార్ల ప్రతినిధి ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని ఉద్దేశిస్తూ

మిగతా 2 లో

## సీఎం సీటు పోతుందని రేవంత్‌కు భయం



### రిజర్వేషన్ల రద్దు నాటకం కాంగ్రెస్ కుట్రనే

మీరు చేస్తున్నదే 'గాడిద గుడ్డు': సంజయ్

రాజ్యాంగం భగవద్గీత అని మోదీ చెప్పారు: కేంద్ర మంత్రి మురుగన్

భగత్‌నగర్/హైదరాబాద్, మే 1 : కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి సీటు పోతుందనే భయం పట్టుకుందని కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం రాత్రి కరీంనగర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బీజేపీ, ఆర్ఎస్-ఎస్‌ను బద్నాం చేస్తే చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమన్నారు. రిజర్వేషన్ల రద్దు నాటకం కాంగ్రెస్ కుట్రలో భాగమేనని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నాన్ లోకల్ అని, పదేళ్లు అధికారంలో ఉన్నా ప్రజలకు చేసిందేమి లేదన్నారు. నరేంద్ర మోదీ తెలంగాణకు గాడిదగుడ్డు కూడా ఇవ్వలేదన్న రేవంత్ వ్యాఖ్యలపై సంజయ్ స్పందించారు. "రేవంత్ రెడ్డీ.. మహిళల అకౌంట్లో నెలనెలా రూ.2,500 వేశావా? మరి అది గాడిద గుడ్డే కదా, వృద్ధులకు నెలనెలా రూ.4వేలు ఇచ్చావా? రైతుల అకౌంట్లో రూ.15వేలు

మిగతా 2 లో

## కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయగలరా

సీఎం రేవంత్‌వి వ్యర్థ ప్రయత్నాలు

తెలంగాణ భవన్ మేడు వేడుకల్లో కెటిఆర్ 4



## రైతురుణమాఫీకి కట్టుబడి ఉన్నాం

బిఆర్ఎస్, బిజెపిలవి దుష్ప్రచారాలు..

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కోమటిరెడ్డి 3





# కేసీఆర్ ప్రచారంపై 48 గంటల నిషేధం



### మొదటి పేజీ తరువాయి

రాత్రి 8 గంటల వరకు ఈ నిషేధం అమలులో ఉండనుంది. ఈ మేరకు ఉత్తర్వులను రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారులు.. బుధవారం రాత్రి 7 గంటల సమయంలో మహబూబాబాద్ జిల్లా కురవి మండలం గుండ్రాతిమడుగు శివారు పెద్దతండా క్రాస్‌రోడ్డు వద్ద కేసీఆర్‌కు అందజేశారు.
ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి బయలుదేరిన బస్సుయాత్రను పెద్దతండా వద్ద ఆపిన అధికారు లు ఉత్తర్వులను అందజేసి కేసీఆర్ సంతకాలు తీసుకున్నారు. దీంతో, షెడ్యూల్ ప్రకారం గురువారం జమ్మికుంటలో నిర్వహించాల్సిన రోడ్‌షోను కేసీఆర్ రద్దు చేసుకున్నారు. మహబూబాబాద్‌లో ప్రచారం అనంతరం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు.

**సిరిసిల్లలో చేసిన వ్యాఖ్యలే కారణం**

ఏప్రిల్ 5వ తేదీన సిరిసిల్లలో నిర్వహించిన మీడియా సమావేశంలో తమ పార్టీపై, సీఎం రేవంత్ రెడ్డిపై కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేత నిరంజన్ ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై ఏప్రిల్ 17న ఈసీ కేసీఆర్‌కు నోటీసులు పంపింది. నోటీసులకు కేసీఆర్ వివరణ ఇస్తూ.. సిరిసిల్లలో ఎన్నికల ఇంచార్జులుగా ఉన్న అధికారులు తెలుగువారు కాదని, వారికి తెలుగు మాండలికం తెలియదని పేర్కొన్నారు. సందర్భానుసారంగా చెప్పిన కొన్ని మాటలను తీసుకుని కాంగ్రెస్ ఫిర్యాదు చేసిందని, ఆంగ్ల అనువాదంలో వాటిని వక్రీకరించారని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపైన మాత్రమే విమర్శలు చేశానని, ఆ పార్టీ నాయకుల వ్యక్తిగత అంశాలపై విమర్శలు చేయలేదని పేర్కొన్నారు.
పరిశీలించిన ఈసీ.. కేసీఆర్ ఎన్నికల నిబంధనల్ని ఉల్లంఘించారని పేర్కొంటూ తాజాగా ఆయన ప్రచారంపై 48 గంటల నిషేధాన్ని విధించింది. ఎన్నికలకు సంబంధించి కేసీఆర్ ఎటువంటి బహిరంగ సభలు, ఊరేగింపులు, ర్యాలీలు, ప్రదర్శనలు, ఇంటర్వ్యూలలో పాల్గొనరాదని, ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియాలో బహిరంగ ప్రకటనలు చేయరాదని ఈసీ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. సిరిసిల్లలో మీడియా సమావేశంలో కాంగ్రెస్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రస్థాయిలో ఖండిస్తున్నట్లు, మందలిస్తున్నట్లు ఈసీ పేర్కొంది.
కాంగ్రెస్‌పై అవమానకరరీతిలో వ్యాఖ్యలు చేశారని మండిపడింది. ఎన్నికల నియమావళిని, కమిషన్ ఆదేశాలు, సూచనలను కేసీఆర్ ఉల్లంఘించారని తెలిపింది. 2019 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కూడా నిబంధనలను ఉల్లంఘించారని హెచ్చరించామని, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని సలహా ఇచ్చామని కేసీఆర్‌కు ఈసీ గుర్తు చేసింది.

**ఇదెక్కడి అరాచకం?: కేటీఆర్**

కేసీఆర్‌పై ఈసీ నిషేధాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. 'తెలంగాణ ఆవాజ్ అయిన కేసీఆర్ గొంతుపై నిషేధమా? ఇదెక్కడి అరాచకం? మోదీ విద్వేష వ్యాఖ్యలు ఈసీకి వినిపించలేదా?' అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ చేస్తున్న వ్యాఖ్యలపై వేలాది మంది పౌరులు ఫిర్యాదులు చేసినా చర్యలు లేవని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌పైనా విమర్శలు గుప్పిస్తూ.. రేవంత్ బూతులు ఈసీకి ప్రవచనాల్లా అనిపించాయా? అని పేర్కొన్నారు.
'ఇది బడే భాయ్.. చోటే భాయ్ కలిసి చేసిన కుట్ర కాదా? కేసీఆర్ పోరుబాట చూసి బీజేపీ, కాంగ్రెస్ ఎందుకు వణుకుతున్నాయి? మీ అహంకారానికి అధికార దుర్వినియోగానికి తెలంగాణ ప్రజలు తగిన సమాధానం చెబుతారు' అని కేటీఆర్ హెచ్చరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందిస్తూ.. కేసీఆర్ బస్సు యాత్రకు బయల్దేరితే కాంగ్రెస్, బీజేపీ నాయకులు గజ గజ వణుకుతున్నారని విమర్శించారు. మోదీ మతవిద్వేషాలు రెచ్చగొడితే, రేవంత్‌రెడ్డి బూతులు మాట్లాడితే ఈసీకి వినిపించవా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను రెండురోజులు ఆపినంత మాత్రాన ఏమవుతుందని, ఆయన ప్రజల గుండెల్లో ఉంటారని పేర్కొన్నారు.

**కేసీఆర్ వ్యాఖ్యలు ఇవీ..**

గత నెల 5వ తేదీన.. ఎండిన పంటల పరిశీలన కోసం కరీంనగర్, సిరిసిల్ల ప్రాంతాల్లో కేసీఆర్ బస్సు యాత్ర నిర్వహించారు. అనంతరం సిరిసిల్లలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించి.. ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు గుప్పించారు. ఆ వ్యాఖ్యలు ఇవీ..
'ప్రస్తుత ప్రభుత్వం తెలివితక్కువ, అసమర్థ, అవివేక, అర్భక, చవట విధానాల వల్లనే నాశనానికి వచ్చిందిబీ నీటి నిల్వ సామర్థ్యం తెల్వని లత్‌కోర్‌లు, చవట దద్దమ్మలు రాజ్యమేలుతున్నరు కాబట్టి ఈ పరిస్థితి వచ్చిందిబీ తప్పించుకోవాలని అనుకుంటే ప్రజలు వీపు విమానం మోత మోగిస్తారు. వదిలిపెట్టరుబీ కాళేశ్వరం పంప్‌లను ఆన్‌చేసి వరదకాలువకు నీళ్లు వదిలారని సిగ్గులేకుండా ముఖ్యమంత్రి మాట్లాడుతాడుబీ సిరిసిల్లలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు మళ్లీ మొదలయ్యేటట్లు ఉన్నాయి. ఓ కాంగ్రెసోడు నిరోధ్‌లు, పాపుడాలు అమ్ముకుని బతకమని అంటడు. నిరోధ్‌లు అమ్ముకొని బతకాల్నా కుక్కల కొడుకుల్లారా? చేనేత కార్మికుల మనోభావాలు దెబ్బతీస్తారాబీ చేనేత కార్మికులను మొన్నటిదాకా దొబ్బితిన్నరు.. దోచుకుతిన్నరని అంటారా దొంగ నా కొడుకుల్లారాబీ రూ.500 బోనస్ ఇవ్వకపోతే గొంతు కొరికి చంపుతాం.'

## నా కనుగుడ్లు పీకేస్తా..పేగులు మెడలో వేసుకుంటానన్న రేవంత్‌పై ఎందుకు నిషేధం పెట్టలే?

'నేను ప్రచారం చేయకుండా 48 గంటల నిషేధం విధించిన భారత ఎన్నికల సంఘం, నా పేగులు మెడలో వేసుకుంటా.. కనుగుండ్లు పీకుతానన్న రేవంత్ రెడ్డిపై ఎందుకు నిషేధం విధించలేదు?' అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. తన ప్రచారంపై 48 గంటల నిషేధం విధించినా పార్టీ కార్యకర్తలు 96 గంటలు అవిశ్రాంతంగా పనిచేస్తారని చెప్పారు.
కాంగ్రెసది దుష్టపరిపాలన అని, ఈ పాలనలో రైతులు నష్టపోతున్నారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని ఓ కొనుగోలు కేంద్రంలో వడ్లు కొనడం లేదనే ఆవేదనతో ఓ రైతు గుండె ఆగి మృతి చెందాడని చెప్పారు. ఉచిత బస్సు పథకం మంచిదే అయినప్పటికీ ఆ పథకం, ఆటోవాలాల పొట్ట కొట్టిందని.. వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.ఎ ఆటోవాలాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగిలిన గ్యారెంటీల్లో ఏదీ అమలవడం లేదని పేర్కొన్నారు. బుధవారం మహబూబాబాద్‌లో కేసీఆర్ బస్సుయాత్ర, కార్నర్ మీటింగ్ నిర్వహించారు. రాత్రి 7.10కు మానుకోట జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ సెంటర్‌కు ఆయన చేరుకున్నారు. కేసీఆర్ ప్రచారంపై ఈసీ నిషేధం విధించిన నేపథ్యంలో ఆయన రాత్రి 7:20 గంటలకు ప్రసంగాన్ని ప్రారంభించారు. 14 నిమిషాల పాటు ప్రసంగించారు. మారుమూల గిరిజన ప్రాంతం కావడంతో అభివృద్ధి చేసేందుకు మహబూబాబాద్‌ను జిల్లాగా తాను ఏర్పాటు చేస్తే, ఈ జిల్లాను రేవంత్ రెడ్డి రద్దు చేస్తానని అంటున్నారని ఆరోపించారు.
జిల్లాగా మహబూబాబాద్ ఉండాలా? పోవాలా? అని ప్రజలను ప్రశ్నించారు. రేవంత్ మెడలు వంచాలంటే మహబూబాబాద్ నుంచి మాలోతు కవితను గెలిపించాలని పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం గోదావరి నీళ్లను తీసుకుపోతుందని, అయినా రేవంత్‌రెడ్డి మౌనంగా ఉన్నారని విమర్శించారు. అధికారంలోకి వస్తే రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తుచేశారు. మరి.. ఆ డబ్బు ఖాతాలో పడిందా? వరి పంటపై రూ.500 బోనసగా వచ్చిందా? అని ప్రశ్నించారు. కాగా మంగళవారం రాత్రి కొత్తగూడెం కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న అనంతరం కేసీఆర్, అక్కడి సింగరేణి అతిథి గృహంలో బస చేశారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు పార్టీ నేత వనమా వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కోసం చురుగ్గా పనిచేయాలని వనమాను కేసీఆర్ కోరారు.

# 400 సీట్లలో హైదరాబాద్ కమలం ఉండాలి



### మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. బుధవారం సాయంత్రం అమిత్ షా హైదరాబాద్ నగరానికి చేరుకున్నారు. పాతబస్తీ లాల్ దర్వాజ మహంకాళి ఆలయం నుంచి శాలిబండలోని సుధా టాకీస్ వరకు నిర్వహించిన రోడ్‌షోలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ అభ్యర్థి మాధవిలతతో కలిసి పాల్గొన్నారు. ప్రచార సమయం ముగుస్తుండటంతో సభలో.. అమిత్ షా క్లుప్తంగా మాట్లాడారు. రజాకార్ల పాలన నుంచి హైదరాబాద్‌కు ముక్తి కల్పించాలని, బీజేపీ అభ్యర్థి మాధవిలతను గెలిపించాలని, నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా బీజేపీ గెలవబోయే 400 ఎంపీ సీట్లలో ఒకటి హైదరాబాద్ నుంచి ఉండాలన్నారు. హైదరాబాదులో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ఇక్కడి ప్రజలను తాకే ధైర్యం ఎవరికీ లేదని చెప్పారు. హిందువులైనా, ముస్లింలైనా ఈసారి బీజేపీకి ఓటేసి గెలిపించాలని కోరారు. కాగా, అమిత్ షా రోడ్‌షోలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ దర్శనం ఇవ్వడంతో కార్యకర్తలు ఉత్సాహంతో ఊగిపోయారు. అభ్యర్థి మాధవిలత సంతోషంతో రాజాసింగ్ చేతులు పట్టుకొని పైకి ఎత్తి నినాదాలు చేశారు. మాధవిలతకు పార్టీ టికెట్ కేటాయించినప్పటి నుంచి రాజాసింగ్ అసంతృప్తితో ఉన్నారు. ఇన్ని రోజులు ప్రచారానికి దూరంగా ఉన్న ఆయన రాత్రి ఒక్కసారి ఆయన కనిపించడంతో కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

**రోడ్‌షోతో కార్యకర్తల్లో ఉత్సాహం**

పాతబస్తీలో అమిత్‌షా రోడ్ షో అనుకున్న సమయానికి నాలుగు గంటలు ఆలస్యంగా జరిగినా బీజేపీ కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. రాత్రి 9.25 గంటలకు ఆయన లాల్‌దర్వాజ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 9.33 గంటలకు దేవాలయం నుంచి రోడ్డు షో మొదలైంది. రోడ్‌షో తర్వాత నిర్వహించిన సభలో ప్రచార సమయం ముగుస్తుండటంతో కేవలం ఒకటిన్నర నిమిషం మాత్రమే అమిత్ ప్రసంగించారు. హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి తరఫున పార్టీ అగ్రనేత ప్రచారానికి రావడంతో కార్యకర్తలు ఉత్సాహంలో మునిగిపోయారు.

# లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలుస్తాం

**బిజెపికి పెరుగుతున్న ప్రజామద్దతు.. కాచిగూడ ప్రచారంలో కిషన్ రెడ్డి**

హైదరాబాద్,మే 1 : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో మెజారిటీ సీట్లు గెలిచేది బీజేపీనే అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి ప్రజా మద్దతు రోజురోజుకీ పెరుగు తోందన్నారు. సికింద్రాబాద్ నుంచి పోటీ చేస్తున్న ఆయన.. బుధవారంనాడు కాచిగూడలో గల్లీగల్లీ తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతో రేవంత్, కేసీఆర్ తొండాట ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. చీప్ ట్రిక్స్‌తో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రేవంత్ మాటలను ఇప్పుడు తెలంగాణ ప్రజలు నమ్మడం లేదన్నారు. దేశానికి సంబంధించిన ఈ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు పట్టించుకోరన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, మోదీకే ఓటు వేస్తామని రాష్ట్రంలోని చాలా గ్రామాల్లో ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని అన్నారు. సెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ ప్రజలు నిలదీస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. మోసపూరితమైన ఆరు గ్యారెంటీల కాంగ్రెస్ బండారాన్ని ప్రజలు గమనించారని, ఎన్నికల
ప్రచారం సందర్భంగా ప్రజల వద్దకు వెళ్తున్న నాయకులను నిలదీస్తున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలపై అడిగితే తాను మాట్లాడలేనని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చన్నారు. దొంగ వీడియోలతో బీజేపీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని, ఓడిపోతామని భయంతో కాంగ్రెస్ ఈ విధంగా నీచానికి దిగజారిందని మండిపడ్డారు. దళిత, గిరిజన, బీసీలతోపాటు అగ్రవర్ణాల పేదల గురించి ఎలాంటి అవాకులు చెవాకులు పేలినా సహించేది లేదని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ కృషాంక్ అరెస్ట్

**హైదరాబాద్ ఓయూ స్టేషన్‌కు తరలింపు**

యాదాద్రి,మే 1 : భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ఇంచార్జ్ కృషాంక్‌ను పోలీసులు బుధవారం నాడు అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ చేయడంతో అదుపులోకి తీసుకున్నారు. కృషాంక్‌పై మంగళవారం పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వస్తుండగా చౌటుప్పల్ మండలం పంతంగి చెక్ పోస్ట్ వద్ద అతడిని అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో కృషాంక్ యాక్టివ్‌గా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నారు. కృషాంక్‌పై కేసు నమోదు కాగా.. పోలీసులు అరెస్ట్ చేశారు. 2018కి ముందు కృషాంక్ కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. పంతంగి టోల్ ఎ÷-లాజా వద్ద అడ్డుకున్నారు. వాహనం తనిఖీ పేరిట 30 నిమిషాల పాటు ఆయన కారును ఆపారు. హైదరాబాద్ వెళ్లేందుకు అనుమతించాలని క్రిశాంక్ పోలీసులను కోరగా, ఉన్నతాధికారులు వస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం క్రిశాంక్ కారులోనే చౌటుప్పల్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎక్కి.. చౌటుప్పల్ పీఎస్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇదే అంశంపై క్రిశాంక్ స్పందిస్తూ.. తనను ఎందుకు చౌటుప్పల్ పీఎస్‌కు తీసుకెళ్తున్నారో తెలియడం లేదని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అయితే చౌటుప్పల్ నుంచి హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నట్లు తెలిసింది. కాగా, క్రిశాంక్‌పై ఓయూ పీఎస్‌లో కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

# పాలమూరు నుంచి మన్నెను గెలిపించాలి

**బిఆర్ఎస వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు**

హైదరాబాద్,మే 1 : సమైక్య పాలనలో కరువు కాటకాలకు.. వలసలకు పేరొందిన ఉమ్మడి పాలమూరు జిల్లా.. కేసీఆర్ హయాంలో ఆకుపచ్చగా మారింది. బీఆర్ఎస్ పాలనలో సాగునీరు అందటంతో.. పడావుబడ్డ పాలమూరు నేల.. పసిడి పంటలతో సస్యశ్యామలమైంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీల అసమర్థత వల్ల వెనుకపడేయబడ్డ పాలమూరు ప్రాంతం.. కేసీఆర్ పరిపాలనలో సుభిక్షంగా మారింది. మహబూబ్‌నగర్ ప్రాంత అభివృద్ధికి దోహదపడ్డ గులాబీ జెండా.. ఈ గడ్డపై మ-రోసారి ఎగరాల్సిన సమయం వచ్చింది. మన బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి, పాలమూరు ముద్దుబిడ్డ మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. శ్రీనివాస్ రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపీగా నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. రైల్వే స్టేషన్ల సుందరీకరణ, కొత్త రైల్వే లైన్లు, రైల్వే బ్రిడ్జీల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తన హయంలో సాధించారు.

# రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర



### మొదటి పేజీ తరువాయి

రిజర్వేషన్లు రద్దు చేయాలనుకుం టున్నారు. రాజ్యాంగాన్ని మార్చడానికి జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్‌ను వేశారు. 2002లో వెంకటాచలయ్య కమిషన్ స్పష్టమైన నివేదిక ఇచ్చింది. రాజ్యాంగాన్ని ఎలా సవరించాలో వెంకటాచలయ్య కమిషన్ నివేదిక ఇచ్చింది. అప్పుడు ఇచ్చిన నివేదిక ఇప్పుడు అందుబాటులో లేదు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో రాజ్యాంగాన్ని మార్చే అవకాశం బీజేపీకి లేకుండా పోయిందని అన్నారు. క్రమంగా ఒక్కో రాష్ట్రంలో బీజేపీ బలవంతంగా అధికారంలోకి వచ్చిందని.. ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే వాటిని పడగొట్టి దాదాపు 8 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. నా వాదనలపై సరైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మోదీ, అమిత్ షాకు ఉందన్నారు. అందుకే భాజపా ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సీబీఐ, దిల్లీ పోలీసులను వాడుకుంటోందని దుయ్యబట్టారు. కుల ఆధారిత రిజర్వేషన్లు సరికాదని 2015లో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త ఎన్‌జీ వైద్య పత్రికల్లో వ్యాసాలు రాశారు. ఆయన రాసినట్టే 2025 నాటికి రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా ప్రయత్నిస్తోంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలను సవరించాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి. రిజర్వేషన్ల రద్దు కోసమే భాజపా 400 సీట్లు కావాలని చూస్తోంది. దేశాన్ని హిందూదేశంగా ప్రకటించాలనేది ఆర్ఎస్ఎస్ మౌలిక సిద్ధాంతం. ఎస్సీలకు సమానత్వం, హక్కులు లేని హిందూ రాష్ట్రం కావాలని ఆర్ఎస్ఎస్ రెండో సర్‌సంఘ్ చాలక్ గోల్వాల్కర్ రాశారు. దురదృష్టవశాత్తూ దళితులకు కూడా సమాన హక్కులు ఇచ్చారని రాశారు. పదేళ్ల తర్వాత రిజర్వేషన్లు 2015లో తొలగించాలని సూచించారు. ఆయన చెప్పిన గడువు దగ్గరికి వచ్చింది కాబట్టి ఇప్పుడు రద్దుకు యత్నిస్తున్నారు. గత లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ కూడా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడారని సిఎం రేవంత్ గుర్తు చేశారు. మండల్ కమిషన్ బీసీలకు 27శాతం రిజర్వేషన్లకు సిఫారసు చేసినప్పుడు భాజపా నిరసన ఉద్యమం చేసింది. బీసీ రిజర్వేషన్లు సమ్మతమేనని 9 మంది సభ్యుల సుప్రీం ధర్మాసనం తీర్పు చెప్పిందని
గుర్తు చేశారు. 1925లో మొదలైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ రాబోయే వందేళ్లలో చేయాల్సిన లక్ష్యాల కోసం పని చేస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. దేశాన్ని హిందూ దేశంగా ప్రకటించాలని, రిజర్వేషన్లు తొలగించాలని ప్రాధాన్యంగా పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి విమర్శించారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిబుల్ తలాక్, పౌర సవరణ చట్టం, యూనిఫాం సివిల్ కోడ్ అన్నీ ఆర్ఎస్ఎస్ విధానాలు అని రేవంత్ రెడ్డి అన్నారు. 17వ లోక్ సభలో ఇవన్నీ మోదీ సాధించారని.. రాబోయే 18వ లోక్ సభలో రిజర్వేషన్లను రద్దు చేయడానికి ప్రణాళికాబద్ధంగా ప్లాన్ వేస్తున్నారని ఆరోపించారు. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్ షా మాట్లాడినట్లుగా ఓ వీడియో వివాదాస్పదం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీకి మూడింట రెండింతులు మెజారిటీ వస్తే దేశంలో రిజర్వేషన్లను రద్దు చేయాలనుకుంటున్నారని ఆరోపించారు. తన వాదనలపై సరైన వివరణ ఇచ్చు కోవాల్సిన బాధ్యత మోదీ, అమిత్ షాకు ఉందని డిమాండ్ చేశారు. ఎవరో సోషల్ మీడియాలో అమిత్ షా వీడియో వైరల్ అయితే.. తనను ఆ నేరం ఎందుకు నెడుతున్నారని ప్రశ్నించారు. నన్ను ఎందుకు బాధ్యుడ్ని చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని హోం మంత్రిత్వ శాఖ సీరియస్ అయి.. నా మీద సీరియస్ అయింది. ఆగమేఘాల మీద దేశ భద్రతకు ఏదో ముప్పు వచ్చినట్లుగా నాకు నోటీసులు ఇచ్చింది. నాన్ బెయిలబుల్ కేసులు పెట్టింది. నన్ను విచారణకు రావాలని బలవంతం చేస్తున్నారు. ఢిల్లీ పోలీసులు కేంద్ర హోంశాఖ పరిధిలో పని చేస్తుంటారు కాబట్టి, వారినే నన్ను వేధించడానికి ఎంచుకున్నారు. రాష్ట్రాల పరిధిలోని పోలీసులు ఆ రాష్ట్ర ప్రభుత్వం కింద పని చేస్తుంటారు. వా ళ్ల ముందు లొంగిపోతానని ఈ దిల్లీ సుల్తానులు ఎందుకు అనుకుంటున్నారో నాకు అర్థం కావట్లేదు. మోదీ, అమిత్ షా నన్ను బెదిరించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# సీఎం సీటు పోతుందని రేవంత్‌కు భయం




### మొదటి పేజీ తరువాయి

వేస్తానని చెప్పి గాడిద గుడ్డు, గుండు సున్నా చేసినవ్. వడ్లకు రూ.500బోనస్ అని చెప్పి గాడిద గుడ్డు చూపిస్తున్నవు" అంటూ మండిపడ్డారు. రాజ్యాంగాన్ని భగవద్గీతగా మోదీ అభివర్ణించారని కేంద్ర మంత్రి మురుగన్ అన్నారు. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను తాను బతికున్నంత కాలం మార్చే ప్రసక్తి లేదని మోదీ ప్రతి సమావేశంలోనూ చెబుతున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం కోసం బీజేపీ కట్టుబడి ఉందని చెప్పారు.



## కార్మిక హక్కులను కాపాడుకుందాం

*కేంద్రంలోమోదీ గద్దె దించుదాం. కార్మికులకు ఐఎఫ్‌టీయూ పిలుపు*




రోమింగ్ న్యూస్, శ్రీశైలం: శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ స్థానిక భగత్ సింగ్ కాలనీ యందు.ప్రపంచ కార్మిక దినోత్సవం. 138 మే డే సందర్భంగాకాలనీలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద. అనుబంధమైన ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం వై శీను మాట్లాడుతూ. అమెరికా దేశాన సిగాగో నగరంలో కార్మికులుతమ ప్రాణాలను త్యాగం చేసి. 12 గంటల పని విధానాన్ని కార్మికుల ప్రపంచవ్యాప్తంగా సాధించుకున్నారని. అందుకు అమరులకు గుర్తుగా ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుపడుతుందని చనిపోయిన కార్మిక వీరుల అందరికీ విప్లవ జోహార్లు అర్పిస్తూ.నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చట్టాలను హక్కులను.లికాలరాసే విధంగా వ్యవహరిస్తున్నారని 44 కార్మిక చట్టాలనురద్దు చేశారనికార్మిక సంక్షేమ బోర్డులను నిరుయోగం చేశారని. కార్మికులు సంఘాలు. బలవంతంగా పనుల నుంచి తొలగిస్తున్నారని.. భావన నిర్మాణ కార్మిక రంగం మోటార్ రంగం ఆటోమొబైల్ రంగం. ఇప్పటికే. రోడ్డున పడి వేశారని. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనిత వేతన చట్టాన్ని అమలు చేయకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని. పిఎఫ్ ఈపీఎఫ్. పని భద్రత ఆరోగ్య భద్రత. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని. అనేక ప్రవేట్ కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించలేదని.

అందుకు ఉదాహరణ ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఔట్సోర్సింగ్ తోటమాలి శానిటేషన్ యోగంలో పనిచేస్తున్న దాదాపు 1600 మంది కార్మికులు. నిత్యం సేవలు చేస్తున్నారని కనీస వేతన చట్టం ప్రకారం 21,000 ఇవ్వాల్సిందని శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని సాక్షాత్తు న్యాయస్థానాలు చెప్పినప్పటికీ పాలకవర్గమైనటువంటి ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని. అందుకు ఐటీడీలో పనిచేసే తాత్కాల ఉ ద్యోగస్తులు జిఎంఆర్ పాలిటెక్నిక్ లో. ప్రభుత్వ హాస్పిటల్లో కాంట్రాక్టాక్టర్లకుపారిశుద్ధ్య. నెలలు తరబడి జీతాలు చెల్లించడం లేదు. ప్రశ్నించిన వారిని ఉద్యోగాల్లో తొలిగేయడం వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తోటమాలి కార్మికులు వారి హక్కుల కోసం యూనియన్ పెట్టుకుంటే. అధికార పార్టీ ఎమ్మెల్యే. మిమ్ములను ఉద్యోగాల నుంచి తొలగిస్తాం మీకు జీతాలు ఇవ్వమువారిని బెదిరిస్తున్నారు. భారత రాజ్యాంగంలో కార్మిక హక్కులకుప్రత్యేక స్థానాన్నిఅమలు చేసిందని హక్కులు నిలబడకని కోసం కార్మిక హక్కుల నిలబెట్టుకొని వందల మంది కార్మికులు. జైలు జీవితాలనుప్రాణాలను పణంగా పెట్టి ఇప్పటికీ పోరాటాలు చేస్తున్న కానీకేంద్రంలో మోడీ ప్రభుత్వంరాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. కార్మిక హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తున్నారని. మీ హక్కులను మీరు కాపాడుకోవాలంటే కార్మిక ఉద్యమాలు బలోపితం చేయాలి. ఓట్ల కోసం వచ్చే ప్రతి నాయకున్ని కార్మికుల ప్రశ్నించాలి. ప్రశ్నించినప్పుడే మీ కార్మిక హక్కులను మీరు కాపాడుకుంటారని. ప్రపంచ కార్మిక దినోత్సవం. హక్కులను తెలియజేయి కార్మిక దినోత్సవం జరుపబడుతుందని కార్మికులకు ఈ సందర్భంగా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు స్థానిక నాయకులు పి మల్లికార్జున. గౌడు యాదగిరి. శివామి మల్లమ్మకౌశిక్ శివ కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## హార్ట్ ఎటాక్ ల తో అకాల మరణాలు

*జనగామలో అడ్వకేట్ లింగమూర్తి, కాంగ్రెస్ నేత మోయిన్ మృతి*





జనగామ, మే 1 (రోమింగ్ న్యూస్ ) : ఇటీవల హార్ట్ ఎటాక్ లతో అనేకమంది అకాల మరణం పొందుతున్నారు. బయటికి చలాకీ గా ఉంటూ ఎలాంటి అనారోగ్యం లేదు అనిపించే పలువురు.. ఉన్నట్టుండి గుండె నొప్పికి గురై మృత్యువాత పడుతున్నారు. వైద్య పరంగా ఎంతో అభివృద్ధి చెందిన ప్రస్తుత ఆధునిక యుగంలో కూడా ఇలా మరణాలు సంభవించడం పట్ల ఎప్పుడు ఎవరి మరణ వార్త వినాల్సి వస్తుందో అర్థం కావడం లేదు అని పలువురు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు ప్రమాదాలలో అనేకమంది అర్థాంతరంగా మరణిస్తుండగా మరోవైపు 40 నుండి 60 సంవత్సరాల లోపు ఆరోగ్యంగా ఉన్నవాళ్లు ఒక్కసారిగా హార్ట్ ఎటాక్ తో మరణించడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం జనగామలో న్యాయవాదిగా పనిచేస్తున్న స్టాంప్ వెండర్ నలమాసు లింగమూర్తి (55), మరోవైపు కాంగ్రెస్ సీనియర్ లీడర్ గా డెకరేషన్ ఆర్టిస్ట్ మోయిన్ భాయిగా అనేక మందికి సుపరిచితుడైన మహమ్మద్ మోయిన్ గుండెపోటుతో మరణించారు. వీరి ఆకస్మిక మరణం పట్ల పలువురు న్యాయవాదులు, కాంగ్రెస్ నాయకులు సంతాపంతో పాటు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కొద్దిరోజుల క్రితం జనగామ కు చెందిన ప్రముఖ వ్యాపారి మయూరి ఐరన్ మర్చంట్ పార్ట్నర్ చిన్నం నరసింహులు కూడా ఉన్నట్టుండి హార్ట్ ఎటాక్ తో మరణించిన విషయం తెలిసిందే. కరోనా సమయంలో కోవిషీల్డ్ బూస్టర్ డోస్ ఇంజక్షన్ తీసుకున్న కారణంగా అనేకమంది అనారోగ్యాలు పాలవుతున్నారని, మరి కొంతమంది హఠాన్మరణం చెందుతున్నారని పలువురు చెప్పుకుంటున్నారు. దీనికి బలం చేకూర్చే విధంగా ఇటీవల పరిశోధనలో కోవిడ్ షీల్డ్ లో కొన్ని లోపాలు ఉన్నట్లు నిర్ధారణ అయినట్లు వార్తలు కూడా వచ్చాయి. ఏది ఎలా ఉన్నా ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యానికి ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. క్రమశిక్షణతో కూడుకున్న జీవన విధానంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామము చేస్తూ, తగినంత విశ్రాంతిని కూడా ఈ శరీరానికి అందిస్తూ, మంచి ఆలోచనలతో, మంచి అలవాట్లతో నీతివంతమైన జీవన విధానాన్ని కలిగి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకత కూడా చాలా ఉంది. ఏ చిన్నపాటి అనారోగ్యం పాలైనా సరే వెంటనే తగిన చికిత్సను తీసుకుంటూ ఆరోగ్యం పట్ల అజాగ్రత్త వహించకుండా జాగరుకత తో మెలగాలి.

# రైతురుణమాఫీకి కట్టుబడి ఉన్నాం

**బిఆర్ఎస్, బిజెపిలవి దుష్ప్రచారాలు.. కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కోమటిరెడ్డి**





నల్గొండ, మే 1 : సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లుగా ఆగస్ట్ 15 కల్లా రైతులకు రుణమాఫీ చేసి చూపసుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భావోద్వేగంగా ప్రసంగించారు. గల్లీ నుంచి నన్ను ఢిల్లీ వరకు పంపిన మీకు నా చర్మం వలిచి చెప్పులు కుట్టించినా తక్కువే. కాంగ్రెస్ కార్యకర్తల కోసం నా ప్రాణాలైన ఇస్తా. నాకు కొడుకు లేడు.. మీరే నా వారసులు.. నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో నా సొంత డబ్బులతో 35 ఏసీలు పెట్టించిన. సీఎం వద్ద ఏ పని కావాలన్నా నేను చేసుకొస్తా.. భారీ మెజార్టీ మీరు ఇవ్వండి. కాబోయే ఎంపీ రఘు వీర్‌తో కలిసి సర్పంచ్ ఎన్నికల్లో మీ కోసం పని చేస్తాం. పేద పిల్లల చదువు బాధ్యత ప్రతీక్ పౌండేషన్ తీసుకుంటుందని మంత్రి తెలిపారు. నీటి కరువుకు కారణం బీఆర్ఎస్ పార్టీనే అని ఆరోపించారు. 2004లో 33 కిలోమీటర్ల ఎస్ఎల్బీసీ పూర్తి చేస్తే కేసీఆర్ ఆ ప్రాజెక్టును పక్కన పెట్టేశారని విమర్శించారు. మూడేళ్లలో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో రెండు వందల ఎకరాల్లో పది వేల ఇల్లు కడుతామన్నారు. కేటీఆర్, కేసీఆర్ మానసిక పరిస్థితి దిగజారి పోయిందని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసిలో వేసినట్టే అని అన్నారు. దేశంలో సంకీర్ణ ప్రభుత్వం రాబోతుందని, రాహుల్ ప్రధాని అవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

ఆగష్టు పదిహేనులోపు రైతు రుణమాఫీ చేయకపోతే దేనికైనా సిద్ధమే అని సవాల్ విసిరారు. అగ్గిపెట్టె రావు మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## నల్లగొండలో ఎగిరేది గులాబీ జెండానే

**రెండు ఎంపి సీట్లను గెలుస్తామన్న జగదీశ్ రెడ్డి**



సూర్యాపేట, మే 1 : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల్లో ఎగిరేది గులాబీ జెండానే అని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండలం పాచ్యా నాయక్ తండాలో నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. నల్లగొండ, భువనగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం తథ్యం అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు మోసపోయని ప్రజలు వాపోతున్నారు. కేసీఆర్‌ను వదులుకొని తప్పు చేశామనే భావన ప్రజల్లో ఉందని తెలిపారు. కొత్త పథకాలు ఇవ్వక పోగా కేసీఆర్ ఇచ్చినవి కొనసాగించలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే పనులు పక్కన పెట్టి ప్రజలకు సంబంధం లేని అంశాలతో కాంగ్రెస్, బీజేపీ నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను విస్మరించిన హస్తం పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కుమారి బాబు నాయక్, జడ్పీటీసీ సంజీవ నాయక్, పార్టీ అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, సీనియర్ నాయకులు రౌతు నరసింహారావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఉట్కూరి సైదులు, సత్యం, గోవిందరెడ్డి, బాలాజీ నాయక్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కీ ఆవాజ్‌పై నిషేధమా ?

*ఇసి నిర్ణయంపై కెటిఆర్ ఆగ్రహం*

హైదరాబాద్,మే 1 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై ఎన్నికల కమిషన్ నిషేధం విధించడం పట్ల ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఏకంగా తెలంగాణ కీ ఆవాజ్ కేసీఆర్ గొంతుపైనే నిషేధమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్విట్టర్ (ఎక్స్ ) వేదికగా ఈసీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. మోదీ విద్వేష వ్యాఖ్యలు ఈసీకి వినిపించలేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. వేలాది మంది ప్రజలు ఫిర్యాదు చేసినా మోదీపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి బూతులు ఈసీకి ప్రవచనాల్లాగా అనిపించాయా? అని నిలదీశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దరిద్రపు నోటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇది బడే భాయ్..చోటే భాయ్ కలిసి చేసిన కుట్ర కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ పోరుబాటతో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎందుకు వణికిపోతున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. మీ అహంకారానికి, వ్యవస్థల దుర్వినియోగానికి తెలంగాణ ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

## తెలంగాణలో పోలింగ్ సమయం పెంపు

*ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్*

హైదరాబాద్,మే 1 : లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో పోలింగ్ సమయాన్ని పెంచుతూ ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలో నాలుగో దశలో ఎన్నికలు మే 13న జరుగనున్న విషయం తెలిసిందే. ఆ రోజున ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వడగాలులు, ఎండల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచేందుకు పోలింగ్ సమయాన్ని ఈసీ పెంచింది.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
2 మే 2024





# కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయగలరా

## సిఎం రేవంత్‌వి వ్యర్థ ప్రయత్నాలు

## తెలంగాణ భవన్ మేడు వేడుకల్లో కెటిఆర్



హైదరాబాద్,మే 1 : తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మే డే వేడుకల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెమటబొట్టే చరిత్రకు ఆధారం అని అలిశెట్టి ప్రభాకర్ అన్నారు. శ్రామికులే చరిత్ర నిర్మాతలు.. కార్మికులే సంపద సృష్టికర్తలు.. శ్రమైన జీవన సౌందర్యానికి సమానమైనది ఏది లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కార్మికవర్గం నిర్వహించిన పాత్ర ఎనలేనిది. సకల జనుల సమ్మెలో సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ చేయడంతో విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. వారు తమ సత్తా చాటారు. ఆ తర్వాత ఆర్టీసీ కార్మికులు నిరవధికంగా అండగా నిలిచారు. పబ్లిక్ సెక్టార్‌లో పని చేసే కార్మికులు కూడా తమ విధులను బహిష్కరించి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు అని కేటీఆర్ గుర్తు చేశారు. అనేక పోరాటాల తర్వాత తెలంగాణ సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణలో అద్భుతాలు జరిగాయి. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు. చిన్నచితకా పని చేయలేదు. కాళేశ్వరం నిర్మించాం. కాళేశ్వరం నిర్మాణంలో వేలాది మంది కార్మికుల శ్రమ ఉంది. తాజ్‌మహల్‌ను తలదన్నేలా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నిర్మించాం. అందులోనూ మన కార్మికుల శ్రమ ఉంది. అద్భుతమైన యాదాద్రి నిర్మాణంలో వందలాది కార్మికుల శ్రమ ఇమిడి ఉంది. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే కాళేశ్వరం కూల్చేయాలి. యాదాద్రి ఆలయం, సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి వాటిని కూల్చేయాలని కేటీఆర్ తెలిపారు. వీటన్నింటికి మించి తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలి. ఎందుకంటే తెలంగాణ అంటేనే గుర్తొచ్చేది కేసీఆర్. ఇక ఈయన మళ్లా తన పాత బాస్‌తో మాట్లాడుకుని అటుఇటు చేసి కలుపుకుంటే తప్ప కేసీఆర్ ఆనవాళు లేకుండా చేసే సత్తా రేవంత్ రెడ్డికి కానీ ఆయన ప్రభుత్వానికి గానీ లేదు. ఆ విషయంలో మనకు రెండో అభిప్రాయం అవసరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# సంక్షేమ కార్యక్రమాలకు డబ్బులు ఏవీ

## మద్యం ఆదాయంమే సర్కార్‌కు ఆధారం

## అలవిగాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్


## మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల విమర్శలు

హైదరాబాద్,మే 1 : రాష్ట్ర ప్రభుత్వం వద్ద అప్పులే తప్ప.. సంక్షేమ పథకాల కోసం నిధులు లేవని, లంకెబిందెలు ఉన్నాయని వస్తే.. ఖాళీ ఖజానా కనిపిస్తోందని రేవంత్‌రెడ్డి ఎన్నో మీటింగుల్లో గోడు వెళ్లబోసుకున్నది నిజం కాదా అని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని హామీలు గుప్పించి వారి ఓట్లను దండుకున్న కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచిపోయిందని ఆరోపించారు. మద్యం నుంచి వచ్చే ఆదాయం తప్పా రాష్ట్ర ప్రభుత్వానికి మరో ఆదాయం మార్గం లేదన్నారు. దీనిని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన హామీలను నెరవేర్చలేదని అర్థమవుతోందన్నారు. బుధవారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హస్మత్‌పేట్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు సంఘాల నాయకులు, కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తనకు తెలుసని, తనను ఎంపీగా గెలిపిస్తే సమస్యలను నేరుగా మోదీకి విశదీకరించే చనువు తనకు ఉందన్నారు. దేశ ప్రజల విశ్వాసం, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే బీజేపీకి మరోసారి అధికారం అందించేలా ప్రజలు సహకరించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఈటల మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని, గడిచిన నాలుగు నెలల్లో ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగతా ఏ హామీనీ నెరవేర్చలేకపోయారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు 2,500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పింఛను ఇవ్వలేకపోయారని ఈటల పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో దేశానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారన్నారు. అంతకు ముందు ఎల్బీ నగర్‌లో కార్యక్రమాలు పూర్తి చేసుకుని మెట్రోరైల్లో కేపీహెచ్‌బీ వరకూ ప్రయాణించారు. కార్యక్రమంలో నియోజకవ్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కన్వీనర్ శ్రీకర్‌రావు, కార్పొరేటర్ మహేందర్, నాయకులు యంజాల పద్మయ్య, వడ్డేపల్లి రాజేశ్వర రావు, ప్రితంరెడ్డి, సందీప్ మిశ్రా, సురేందర్‌రెడ్డి, షాజహాన్, విశ్వేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

## కడియం శ్రీహరి, తెల్లం బాలరాజులకు హైకోర్టు నోటీసులు

## తదుపరి విచారణ జూన్ 5కు వాయిదా



హైదరాబాద్,మే1 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి కౌంటర్ దాఖలు చేయాలని వారిని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వారిపై అనర్హత పిటిషన్‌ను ప్రభుత్వం తరపు న్యాయవాది స్పీకర్ కార్యాలయానికి అందజేశారు. ఈ నోటీసుల వ్యవహారంతో తెలంగాణ రాజకీయాల్లో కలకలం మొదలైంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేయాలంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కె.పి. వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో వారిద్దరికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది. గతేడాది నవంబర్ చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారు. దాంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలువురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య పేరును ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కానీ తాను బీఆర్ఎస్ తరఫున ఎన్నికల బరిలో నిలబడడం లేదంటూ.. అందుకు కారణాలు వివరిస్తూ.. కేసీఆర్‌కు ఆమె లేఖ రాసింది. అనంతరం కడియం శ్రీహరితోపాటు ఆయన కుమార్తె కావ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి.. రేవంత్ రెడ్డి సమక్షంలో మూడు రంగుల కండువా కప్పుకున్నారు. ఇక వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. మరోవైపు భద్రాచలం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లం వెంకట్రావు సైతం ఆ పార్టీ రాజీనామా చేసి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. నేపథ్యంలో ఓ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులుగా గెలిచి.. మరో పార్టీలోకి వెళ్లడంతో.. వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర విభజన వేళ... అంటే 2014 ఎన్నికల్లో నాటి టీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో కేసీఆర్ అధికారాన్ని చేపట్టారు. ఆ క్రమంలో ఆయన చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలు పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను సైతం తన కారు పార్టీలోకి తీసుకోవడం గమనార్హం.

# సికింద్రాబాద్‌లో బంపర్ మెజార్టీ

## కాంగ్రెస్ గ్యారెంటీలే గెలిపిస్తాయి

## బిఆర్ఎస్‌లో స్వేచ్ఛను కోల్పోయా

## అంజన్‌కుమార్‌తో కలసి ప్రచారంలో దానం

హైదరాబాద్,మే1 : సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రెండు లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై నమ్మకంతో సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సికింద్రాబాద్‌లో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తన గెలుపునకు దోహదపడతాయని అన్నారు. దానం బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా బాకారం బొమ్మలగుడిలో పూజలు చేసి జీపుయాత్ర చేస్తూ పలు బస్తీల్లో ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. రిసాలగడ్డ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్‌ల మోసపూరిత మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలు, హక్కుల కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు దానంకు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సూచించారు. ప్రచారంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అరవింద్‌కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆర్. కల్పనా యాదవ్, వాజిద్ హుస్సేన్, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ జుహేర్ హుస్సేన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిలు కె. గౌరీశంకర్, పొన్నాడ సుబ్రహ్మణ్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బుధవారం సతన్‌నగర్ డివిజన్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమని, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మతతత్వ బీజేపీ, అవినీతి బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హయాంలో పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, నిరుద్యోగం గతంలో ఎప్పుడూ లేనంతగా పెరిగిందన్నారు. రైతుల ఆదాయం డబుల్ చేస్తానన్న బీజేపీ రైతు చట్టాలు తీసుకువచ్చి వారిని మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ, డాక్టర్ రవీందర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నరేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.బీఆర్ఎస్‌లో ఉండగా కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు కూడా ఇప్పించుకోలేకపోయాననిదానం నాగేందర్ అన్నారు. ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు ఆధ్వర్యంలో పలు బస్తీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, దీపా, గోపాల్‌నాయక్‌తో పాటు సుమారు మూడు వందల మంది దానం సమక్షంలో బుధవారం కాంగ్రెస్ లో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో ఉండగా స్వేచ్ఛ కోల్పోయినట్టు చెప్పారు. ఏడున్నర సంవత్సరాల వ్యవధిలో కేసీఆర్‌ను కలిసింది ఐదుసార్లు మాత్రమేనని, కేటీఆర్‌ను కలిసింది కూడా తక్కువేనని తెలిపారు. కార్యకర్తలకు పార్టీ పదవులు కూడా ఇప్పించలేని పరిస్థితులు ఎదుర్కొన్నట్టు వివరించారు. కాంగ్రెస్?లో చేరిన తర్వాత స్వేచ్ఛ లభించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకే తాను పార్టీలో చేరినట్టు చెప్పారు. ఢిల్లీలో సోనియాగాంధీ కార్యాలయం నుంచి ఆదేశాలు అందడంతో ఎంపీగా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. కష్టపడే వారికి గుర్తింపు ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావుకు కార్పొరేషన్ లేదా ఎమ్మెల్సీ పదవి ఇప్పించనున్నట్టు ప్రకటించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎక్కడకు వెళ్లినా తనకు ఆదరణ లభిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తానని దానం ధీమా వ్యక్తం చేశారు.



# దిశ ఎన్‌కౌంటర్‌లో కీలక పరిణామం

## సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే

హైదరాబాద్,మే 1 : 'దిశ' ఎన్‌కౌంటర్ కేసులో సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై పలువురు అధికారులు హైకోర్టు సింగిల్ బెంచ్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ వాదనల అనంతరం సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై విజయసేన్ రెడ్డి బెంజ్ స్టే ఇచ్చింది. 10 మంది పోలీసు అధికారులు ఈ ఎన్‌కౌంటర్ ఘటనలో పాల్గొన్నారని, వీరందరిపై హత్యానేరం కింద కేసు నమోదు చేసి విచారణ జరపాలని గతంలో కమిషన్ తెలిపింది. పోలీస్ అధికారులు సురేందర్, నరసింహా రెడ్డి, షేక్ లాల్ మదార్, సిరాజుద్దీన్, రవి, వెంకటేశ్వర్లు, అరవింద్ గౌడ్, జానకీ రామ్, బాలు రాథోడ్, శ్రీకాంత్ ఆ జాబితాలో ఉన్నారు. వీరిపై ఐపీసీ 302, సెక్షన్ 201 ప్రకారం కేసు నమోదు చేసి విచారణ జరపాలని కమిషన్ తెలిపింది. ఈ నివేదికపై అప్పటి షాద్‌నగర్ సీఐ శ్రీధర్‌తో పాటు తహసీల్దార్లు కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఎన్‌కౌంటర్ తర్వాత జరగాల్సిన ప్రొసిజర్స్‌లో లోపాలు ఉన్నాయన్న కమిషన్..'దిశ' నిందితులను ఉద్దేశపూర్వకంగానే కాల్పులు జరిపారని రిపోర్టు ఇచ్చింది. ఎన్‌కౌంటర్ వాడిన పిస్తోళ్ల వివరాలు కూడా సరిగ్గా లేవని నివేదికలో పేర్కొన్న కమిషన్.. అప్పటి ఎన్‌కౌంటర్‌ను పూర్తిగా తప్పుబట్టింది. కమిషన్ రిపోర్ట్‌పై బుధవారం హైకోర్టు స్టే ఇచ్చింది. దిశా నిందితుల ఎన్ కౌంటర్ కేసులో పోలీసు అధికారులకు ఊరట లభించింది. సిర్పూర్కర్ కమిషన్ నివేదిక ఆధారంగా ఈ కేసులో అధికారులపై చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు స్టే విధించింది.. దిశ ఎన్ కౌంటర్ కేసులో పోలీసులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిర్పూర్కర్ కమిషన్ సూచించిన సంగతి తెలిసిందే. ఈ కమిషన్ రిపోర్టుపై ఏడుగురు పోలీసులు, షాద్ నగర్ తహసిల్దార్ హైకోర్టును ఆశ్రయించారు. సిర్పూర్కర్ కమిషన్ నివేదిక సరిగ్గా లేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇవాళ విచారించిన హైకోర్టు.. కమిషన్ నివేదిక సరిగా లేదని స్టే విధించింది. షాద్ నగర్ తహసీల్దార్ ను అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది.

# పార్లమెంటులో వాణి వినిపిస్తా

## సమస్యలపై నిరంతరం పోరాడుతా

## నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి

జగిత్యాల,మే 1 : గెలిచినా ఓడినా ప్రజా సేవ చేయడమే తనకు తెలుసని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. తనను కరీంనగర్ నుంచి పోటీ చేయమని పార్టీ నేతలు చెప్పినా.. తనకు జన్మనిచ్చిన గడ్డకు సేవ చేయాలనే నిజామాబాద్ నుంచి పోటి చేస్తున్నాని తెలిపారు. ఐదేళ్లుగా ఎంపీగా ఉండి అరవింద్ ఏం చేసాడో చెప్పాలని ప్రశ్నించారు. పసుపు బోర్డు గురించి అడిగితే మరోసారి గెలిపించమంటున్నాడని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి బుధవారం కోరుట్ల సభలో మాట్లాడారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ నియోజవకర్గంలో ప్రధాన సమస్యలప పోరాడుతానని అన్నారు. ఆనాడు కవితకు అవకాశం ఇస్తే చెరుకు ఫ్యాక్టరీ మూసేయించిందని నీకు అవకాశం ఇస్తే విలాసాలతో ప్రజలకు అన్యాయం చేసావన్ని ÷ర్ అయ్యారు. మామిడి మార్కెట్, జేఎన్టీయూ, శాతవాహన యూనివర్శిటీ, రాజీవ్ రహదారి వంటివన్నీ తానే తెచ్చానని తెలిపారు. చెరుకు ఫ్యాక్టరీ వచ్చే ఏడాదిలోగా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, మామిడి పరిశోధన కేంద్రం, మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు తేవాల్సి ఉందని త్వరలో వస్తాయని తెలిపారు. మామాడి ఎగుమతి కోసం రైల్వే మార్గం తెస్తామని ప్రకటించారు. 2004 నుంచి 20-09 కాలంలో ఆనాటి వై.ఎస్.నియోజకవర్గమైన పులివెందులకు ధీటుగా జగిత్యాలను అభివృద్ధి చేసానని చెప్పారు. గల్ఫ్ సంక్షేమ బోర్డుకు సీఎం అంగీకరించారని తెలిపారు. బీడీ కార్మికులకు అండగా ఉంటామని 2014 కటాఫ్ తేదీతో నష్టపోయిన బీడీ కార్మికులకు ఫించన్ ఇస్తామని వెల్లడించారు జీవన్ రెడ్డి

# నైజీరియన్స్ నివసించే ప్రాంతాల్లో కార్డన్ సర్చ్

హైదరాబాద్,మే 1 : రాజేంద్రనగర్, నార్సింగి, సన్ సిటీ, హైదర్ షాకోట్ ప్రాంతాలలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ కొనసాగింది. ముఖ్యంగా నైజీరియన్స్ నివశించే ఇండ్లలో సోదాలు కొనసాగాయి. ప్రతి ఒక్క ఇంట్లో ఉన్న నైజీరియన్స్‌ను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. వారి పాస్ పోర్ట్ , వీసాను పరిశీలిస్తున్నారు. వీసా గడువు ముగిసినా అక్రమంగా రాష్ట్రంలో ఉంటున్నట్లు గుర్తించారు. నైజీరియన్స్ వద్ద డ్రగ్స్ ఉన్నాయా అనే దానిపై పోలీసులు దృష్టి సారించారు. సన్ సిటీని అడ్డాగా చేసుకున్న నైజీరియన్స్. ఇక్కడి నుండే డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. చాలా సార్లు డ్రగ్స్‌తో పట్టుబడ్డారు. బుధవారం తెల్లవారుజాము 5 గంటల నుంచి కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

# ఢిల్లీ పోలీసుల నోటీసులపై కాంగ్రెస్ సమాధానం

## నాలుగు వారాల గడువు కావాలని వినతి

## ఎన్నికల తరవాత వివరణ ఇస్తామని వెల్లడి

హైదరాబాద్,మే 1 : ఢిల్లీ పోలీసుల నోటీసులపై పీసీసీ లీగల్ సెల్ నేతలు సమాధానం ఇచ్చారు. సీఎంకు ఇచ్చిన నోటుసులపై కాంగ్రెస్ లీగల్ సెల్ సభ్యులు నాలుగువారాల గడువును కోరారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి మన్నే సతీష్‌తోపాటు నవీన్, శివకుమార్, అస్మా తస్లీమ్‌లకు కూడా రెండు వారాల గడువు కోరారు. సాంకేతికపరమైన అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసుకునేందుకు ఈ రెండు వారాలు గడువు కోరినట్లు తెలుస్తోంది. అలాగే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా లోక సభ ఎన్నికలు జరుగుతు న్నాయి. ఈ తరుణంలో పీసీసీ అధ్యక్షుడు, సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్‌గా కొనసాగుతున్నారు. ఎన్నికల ప్రచారంలో చాలా బిజీగా ఉండడంతో ఇవాళ విచారణకు రాలేమని పీసీసీ లీగల్ సెల్ వివరణ ఇచ్చింది. సీఎంకు ఇచ్చిన నోటుసులపై హాజరయ్యేందుకు నాలుగువారాల గడువును కోరినట్లు సీఎం రేవంత్ తరపు న్యాయవాది సౌమ్య గుప్తా తెలిపారు. దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ ప్రస్తుతం ఐఎఫ్ఎస్ఓ ఢిల్లీ పోలీసుల ముందు హాజర్యయ్యేందుకు సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. దీనికి కారణం అన్ని రాష్ట్రాల్లోసీఎం రేవంత్ స్టార్ క్యాంపెయినర్‌గా ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ సోషల్ మీడియా పోస్టు కేసులో న్యాయపరంగా ముందుకు వెళ్తాలని నిర్ణయించుకున్నారు. అందుకే తగిన గడువు కోరినట్లు తెలుస్తోంది. ఇక రేవంత్‌కు నోటీసులు ఇవ్వడానికి ప్రధాన కారణం అమిత్ షా చేసిన ఎన్నికల ప్రచారంలోని వీడియోగా చెబుతున్నారు పోలీసులు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లన్నీ తొలగిస్తామంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నట్లుగా ఒక వీడియో తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం కలకలం రేపింది. తెలంగాణలోని సిద్దిపేటలో నిర్వహించిన బీజేపీ ఎన్నికల ప్రచారసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ రంగంలోకి దిగింది. ఈ ఫేక్ వీడియోపై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై స్పందించిన పోలీసులు సీఎం రేవంత్‌తో పాటు కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులను విచారించాలని నిర్ణయించింది.

# లోక్‌సభ ఎన్నికల బరిలో 525 పోటీ

## సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది

## ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ

## ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ వెల్లడి

హైదరాబాద్,మే 1 : తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీలో ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొదలయ్యిందని, ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది, ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ చేస్తున్నారని తెలిపారు. 285 మంది స్వతంత్రుల అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వివరించారు. అభ్యర్థుల సంఖ్య దృష్ట్యా ఏడు స్థానాల్లో మూడు ఈవీఎంలు, 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు ఉపయోగించనున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి హోం ఓటింగ్ ప్రారంభం కానుందన్నారు. హైదరాబాద్ నగరంలో 3,986 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వికాస్‌రాజ్ చెప్పారు. అన్నిచోట్లా ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతోందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌ను జిల్లాల్లో ప్రింట్ చేస్తున్నారని చెప్పారు. ఎన్నిక విధులకు 155 కంపెనీల కేంద్ర బలగాలు వస్తున్నాయన్నారు. 2.94 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నెంబర్ 1950 ఏర్పాటు చేశారని.. దీని ద్వారా ఇప్పటివరకు 1,227 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 35,809 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. 15 వేల మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని సీఈవో వికాస్‌రాజ్ వివరించారు.

# సిఎం స్థాయి దిగజార్చేలా రేవంత్ ప్రసంగం

## భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శ

హైదరాబాద్,మే 1 : ముఖ్యమంత్రి హోదా స్థాయిని దిగజార్చేలా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. ఆయన మాటల్లో పస లేదని ప్రజలు గుర్తించారన్నారు. నాంపల్లిలోని భాజపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, భారాస నేతల ప్రచారాన్ని ప్రజలు నమ్మరన్నారు. ఆఖరికి ఫేక్ వీడియోలు సృష్టించే స్థాయికి రేవంత్‌రెడ్డి దిగజారారని విమర్శించారు.రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారన్నారు. రాజ్యాంగాన్ని ధర్మ గ్రంథంగా చూస్తామని మోదీ, అమిత్‌షా చెప్పారని గుర్తుచేశారు. దాన్ని మార్చే ప్రసక్తే లేదని తమ పార్టీ అగ్రనేతలు చెప్పారని.. అంబేద్కర్‌ను అవమానించేలా రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే రాజ్యాంగానికి తూట్లు పొడిచేందుకు ప్రయత్నించారని లక్ష్మణ్ విమర్శించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
2 మే 2024



# బిజెపి గోబెల్స్ ప్రచారం

## అప్రమత్తంగా ఉండాలన్న హరీష్ రావు

సిద్దిపేట,మే1 : బీఆఆర్ఎస్ పార్టీపై బీజేపీనేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రా మిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. గతంలో దుబ్బాక నుంచి ఫేక్ వీడియోలు చేసి ప్రజలపై వదిలిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ చేసే అబద్దాలు, గ్లోబల్ వీడియోలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బీజేపీ అభ్యర్థిపై ఈసీకి ఫిర్యాదు చేస్తాం. రేపు పోలీసులు స్టేషన్‌లో కేసు పెడతామని స్పష్టం చేశారు. వెంకట్రామిరెడ్డికి జనంఅడుగు అడుగునా నీరాజనం పలుకుతున్నారు. కేసీఆర్ కోరిక మేరకు వెంకట్రామిరెడ్డి పోటీ చేస్తున్నారు. వెంకట్రా మిరెడ్డి మచ్చలేని మనిషి, తెల్ల పేపరు లాంటి వ్యక్తి అని కొనియాడారు. అందరు ఆస్తులు సంపాదించుకోవాలనుకుంటే అతను ఆస్తి పంచి పెడుతమంటున్నాడని పేర్కొన్నారు. అందరిలాగా డబ్బుకు విలువ ఇవ్వకుండా కేవలం ప్రజలకు సేవ చేయడానికి వచ్చారన్నారు. ఇలాంటి మంచి మనసున్న మారాజును భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. గతంలోనూ దుబ్బాక నుంచి నకిలీ వీడియోలు చేసి వదిలారని, బిజెపి అబద్దాలు విని, వీడియోలు చూసి ప్రజలు మోసపోవద్దని సూచించారు. దుబ్బాక అసెంబ్లీ ఎన్నికలప్పుడు రఘునందన్ రావు అబద్దాలు చెప్పి గెలిచారని దుయ్యబట్టారు. రఘునందన్ రావు తప్పుడు మాటలు మానుకోవాలని చురకలంటించారు. మెదక్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి హరీష్ రావు ప్రచారం నిర్వహించారు. సిద్దిపేటలోని కోమటి చెరువు సమీపంలో ఉన్న పార్క్ వాకింగ్ వచ్చిన వారితో హరీష్ ముచ్చటించారు. వాకింగ్ అనేది ఆరోగ్యకరమైన అలవాటు అని, వాకింగ్ తో ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని ఆయన వివరించారు. ప్రజలకు సేవ చేసేందుకు వెంకట్రామిరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన ఇంద్రకరణ్ రెడ్డి



హైదరాబాద్,మే 1 : లోక్ సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే చాలా మంది కీలక నేతలు ఆపార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. లేటెస్ట్ గా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బుధవారం ఆయన బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నిర్మల్ నుంచి పోటీ చేసిన ఆయన.. బీజేపీ అభ్యర్థి మహేశ్వర్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. అప్పటి నుంచి ఆయన కాంగ్రెస్ లో చేరుతారనే ప్రచారం జరిగింది. దీంతో ఇవాళ బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రిజైన చేసిన ఇంద్రకరణ్ రెడ్డి..తన రాజీనామా లేఖను కేసీఆర్ కు పంపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే బీఆర్ఎస్ కు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్ , కడియం శ్రీహరి, తెల్లం వెంకట్ రావు కాంగ్రెస్ లో చేరారు. అలాగే ఆదిలాబాద్‌కు చెందిన మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలాచారి కూడా కాంగ్రెస్‌లో చేరారు.

# ఖమ్మం ప్రచారంలో హీరో వెంకటేశ్ కూతురు

ఖమ్మం,మే 1 : హీరో వెంకటేశ్ పెద్ద కూతురు అశ్రిత ఖమ్మం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తన మామ ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురామ రెడ్డి తరపున ప్రచారం చేశారు. ఖమ్మంలో నిర్వహించిన కాంగ్రెస్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని ఈ ఎన్నికల్లో రఘురామి రెడ్డిని గెలిపించాలని కోరారు. రాఘురామి రెడ్డి గెలిస్తే నియోజకవర్గానికి ఏం చేస్తారో చెప్పారు. ఐదేళ్లలో నామా నాగేశ్వర్ రావు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. అశ్రిత ఎన్నికల ప్రచారం వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఖమ్మంలో కాంగ్రెస్ నుంచి రఘురామరెడ్డి, బీఆర్ఎస్ నుంచి నామా నాగేశ్వరరావు, బీజేపీ నుంచి తాండ్ర వినోద్ రావు పోటీ చేస్తున్నారు. వెంకటేశ్ పెద్ద కూతురు అశ్రిత రఘురామిరెడ్డి కొడుకు వినాయక్ రెడ్డిని పెళ్ళి చేసుకున్న సంగతి తెలిసిందే. వెంకటేశ్ కూడా రఘురామ రెడ్డి తరపున ఖమ్మంలో ఎన్నికల ప్రచారం చేయనున్నారని తెలుస్తోంది.

# బెంగాల్లో కాంగ్రెస్,తృణమూల్ విభేదాలు తీవ్రం

## టిఎంసి కన్నా బిజెపికి ఓటేయడం మేలన్న అధీర్

కోల్‌కతా,మే 1 : జాతీయస్థాయి కూటమిలో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్, టీఎంసీలు.. పశ్చిమబెంగాల్‌లో మాత్రం ప్రత్యర్థులుగా పోరు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించిన తృణమూల్ కాంగ్రెస్.. భాజపాకు బీ-టీమ్‌గా పని చేస్తోందని ఆరోపించింది. తృణమూల్ కంటే భాజపాకు ఓటు వేయడం 'ఉత్తమం' అని సీనియర్ కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌధరి వ్యాఖ్యానించడం ఇందుకు కారణమయ్యింది. దీనిపై స్పందించిన కాంగ్రెస్.. టీఎంసీ తమ మిత్ర పక్షమని, భాజపాను ఓడించడమే తమ లక్ష్యమని సర్దిచెప్పుకునే ప్రయత్నం చేసింది. పశ్చిమబెంగాల్‌లోని బహరంపుర్ లోక్‌సభ పరిధిలో ఇటీవల ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న అధీర్ రంజన్ చౌధరి.. తృణమూల్ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ఈక్రమంలో తృణమూల్ కంటే భాజపాకు ఓటు వేయడం ఉత్తమమని అన్నారు. ఈ వీడియోను భాజపా నేతలు ముమ్మరంగా ప్రచారం చేశారు. దీంతో అధీర్‌పై విమర్శలు గుప్పించిన టీఎంసీ.. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు భాజపాకు బీ-టీమ్‌గా వ్యవహరిస్తున్నారని టీఎంసీ ఎంపీ సాకేత్ గోఖలే విమర్శించారు. కేంద్రంలో భాజపాతోపాటు కేంద్ర సంస్థలతో మమతా బెనర్జీ పోరాడుతుంటే.. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి మాత్రం కాషాయ పార్టీకి ఓటు వేయండని చెప్పడం దారుణ మన్నారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ మాట్లాడుతూ.. పశ్చిమబెంగాల్‌లో భాజపాను ఓడించడమే తమ లక్ష్యమన్నారు. అధీర్ రంజన్ ఏ సందర్భంలో అలా మాట్లాడారో తెలియదన్నారు. రాష్ట్రంలో భాజపాను కట్టడి చేయడమే తమ ధ్యేయమన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 18 చోట్ల విజయం సాధించగా..ఈసారి ఆ సంఖ్యను తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు. జాతీయస్థాయిలో ఏర్పాటైన విపక్షాల కూటమి 'ఇండియా'లో టీఎంసీ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు భాగస్వామ్య పక్షాలే. అయినప్పటికీ ఆయా రాష్టాల్లో మాత్రం వేర్వేరుగానే పోటీ చేస్తున్నాయి.

# సిట్ దర్యాప్తుకు సహకరిస్తా

## తానెక్కడికీ పారిపోలేదన్న ప్రజ్వల్

బెంగళూరు,మే 1 : మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ కుమారుడు రేవణ్ణ, మనవడు ప్రజ్వల్‌లపై నమోదైన లైంగిక దౌర్జన్యం కేసు కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. నిందితుడిగా ఉన్న ప్రజ్వల్ విదేశాలకు పారిపోయాడనే వార్తల నేపథ్యంలో ఆయన ట్విటర్ వేదికగా స్పందించాడు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండించిన ప్రజ్వల్.. ప్రస్తుతం తాను బెంగళూరులో లేనని, త్వరలోనే విచారణకు హాజరవుతానని సీఐడీకి సమాచారం ఇచ్చానని చెప్పాడు. 'ప్రస్తుతం బెంగళూరులో లేనందున విచారణకు హాజరు కాలేకపోతున్నా. ఇదే విషయాన్ని న్యాయవాది ద్వారా సీఐడీ అధికారులకు తెలియజేశా. సత్యం గెలుస్తుంది' అంటూ అధికారిక ఎక్స్ ఖాతాలో ప్రజ్వల్ రేవణ్ణ పేర్కొన్నాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం (÷ూఎ÷ు) ముందు హాజరయ్యేందుకు 7 రోజుల సమయం కావాలని అడిగినట్లు సమాచారం. మరోవైపు లైంగిక వేధింపుల కేసును ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేస్తుండగా, వీడియోలను ఎవరు లీక్ చేశారనే విషయం కన్నడనాట హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. తాజాగా ఈ వ్యవహారంపై ప్రధాని మోదీకి కర్ణాటక సీఎం సిద్ధరామయ్య లేఖ రాశారు. నిందితుడిగా ఉన్న ప్రజ్వల్ రేవణ్ణ దేశం విడిచిపోయాడని.. అతడికి ఉన్న దౌత్య పాస్‌పోర్టును రద్దు చేయాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

# వరంగల్ కాంగ్రెస్‌లో రచ్చ

## ఎంపి అభ్యర్ధి కావ్య ముందే వాగ్వాదం




వరంగల్,మే 1 : కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తుల పర్వం కొనసాగుతూనే ఉంది. అసలే వర్గపోరుతో కొట్లాడుకునే కాంగ్రెస్ పార్టీలో చేరికలు మరో తలనొప్పిగా మారాయి. ఇతర పార్టీల నుంచి కొత్తగా కాంగ్రెస్‌లో చేరుతుండటంతో ఆ పార్టీ క్యాడర్‌లో అస్పృంతృప్తికి కారణమవుతున్నాయి. తాజాగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలసమావేశంలో రసాభాస చోటు చేసుకుంది. మంత్రి కొండా సురేఖ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వరంగల్ సిటీలోని మినిస్టర్ కొండా సురేఖ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ముఖ్య కార్యకర్తల సమావేశానికి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య హాజరయ్యారు. కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలకు, పాత కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. కొత్తగా కాంగ్రెస్‌లో జాయిన్ అయిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ పాత కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ముందే అభ్యర్థులు కొట్టుకున్నారు. ఎంత చెప్పిన వినకపోవడంతో కార్యాలయం నుంచి కావ్య వెళ్లిపోయారు. మంత్రి కార్యాలయం రసభాసగా మారింది. వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య ముందే కాంగ్రెస్ కార్యకర్తలు కొట్టుకున్నారు. కొత్తగా కాంగ్రెస్‌లోకి వచ్చిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ మొదలైన గొడవ.. చిలికి చిలికి గాలివానలా మొదలయింది. కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలు, పాత కార్యకర్తలుగా రెండు వర్గాలుగా విడిపోయి పరస్పరం కొట్టుకున్నారు. గొడవ ఎంతకు సద్దుమణగకపోవడంతో కడియం కావ్య మధ్యలోనే వెళ్లిపోవాల్సి వచ్చింది.

# తెలంగాణకు బిజెపి ఇచ్చింది గాడిదగుడ్డు

## వైరల్‌గా మారిన సిఎం రేవంత్ ట్వీట్

హైదరాబాద్,మే 1 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రస్తుత పాలనపై బీజేపీ విమర్శలు పేలుతుండగా.. కేంద్రంలో బీజేపీ పాలనపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. ఈ క్రమంలో ట్విట్టర్ వేదికగా బీజేపీని ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఓ ట్వీట్ వైరల్‌గా మారింది. తెలంగాణకు బీజేపీ ఏం ఇచ్చింది 'గాడిద గుడ్డు' తప్ప అంటూ సీఎం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడింది బీజేపీనే అంటూ రేవంత్ విరుచుకుపడ్డారు. 'గాడిద గుడ్డు' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది..ఇటీవల కాంగ్రెస్ గాడిదగుడ్డు అంటూ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. ఈ క్రమంలో రేవంత్ ట్వీట్ ఇలా సాగింది.తెలంగాణ అడిగింది?...పాలమూరు - రంగారెడ్డికి జాతీయ హోదా. కానీ బీజేపీ ఇచ్చింది...'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది.. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ...బీజేపీ ఇచ్చింది..'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది..బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ..బీజేపీ ఇచ్చింది'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది..కృష్ణా, గోదావరిలో వాటాల పంపకం.. బీజేపీ ఇచ్చింది.. 'గాడిద గుడ్డు'.తెలంగాణ అడిగింది...మేడారం జాతరకు జాతీయహోదా, కానీ బీజేపీ ఇచ్చింది ..'గాడిద గుడ్డు' తెలంగాణ అభివృద్ధికి బీజేపీనే అడ్డు, పదేండ్ల మోడీ పాలనలో తెలంగాణకు ఇచ్చింది పెద్ద 'గాడిద గుడ్డు' అంటూ రేవంత్ ట్వీట్ చేశారు.




# బాంబు బెదరింపుతో ఉలిక్కిపడ్డ ఢిల్లీ స్కూళ్లు

## వెంటనే సెలవులు ప్రకటించి విద్యార్థులను పంపివేత

### అప్రమత్తమైన ప్రభుత్వం..బెదిరింపులపై ఆరా

న్యూఢిల్లీ,మే 1 : బాంబు బెదిరింపుతో దేశ రాజధానిలో 60కిపైగా పాఠశాలలు వణికిపోయాయి. దీంతో అన్ని బడులకు సెలవులు ప్రకటించి.. విద్యార్థులను ఇళ్లకు పంపించివేశారు. ఢిల్లీ, నోయిడా ప్రాంతాల్లో పదుల సంఖ్యలో స్కూళ్లకు ఏకకాలంలో బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. 60కిపైగా పాఠశాలలకు ఈ మెయిల్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపులకు దిగారు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వారు పిల్లలను తీసుకెళ్లారు. విద్యార్థులు వెళ్లిన తరువాత అన్ని బడుల్లో బాంబు స్క్వాడ్ తనిఖీలు చేసింది. తొలుత షాలిమార్ గార్డెన్‌లోని కాన్వెంట్ పాఠశాలకు ఉదయం 7 గంటలకు మెయిల్ వచ్చింది. పాఠశాల యాజమాన్యం వెంటనే పోలీసులకు ఫోన్ చేసింది. వారు వచ్చి పాఠశాలను తనిఖీ చేసినా.. బాంబు లభ్యం కాలేదు. అలా 60కిపైగా పాఠశాలలకు బెదిరింపు కాల్స్ వెళ్లాయి. ఒకే వ్యక్తి అన్ని పాఠశాలలకు మెయిల్స్ పంపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అతన్ని పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. డీసీపీ అపూర్వ గుప్తా మాట్లాడుతూ.. ఇవాళ ఉదయం నుంచి అనేక పాఠశాలలకు మెయిల్స్ వెళ్లాయి. అన్ని మెయిళ్ల సారాంశం ఒకటేనని.. పాఠశాలలో బాంబు పెట్టినట్లు అందులో ఉందని తెలిపారు. ఢిల్లీ విద్యాశాఖ మంత్రి అతిషి మాట్లాడుతూ.. విద్యార్థులు, తల్లిదండ్రులు కంగారు పడాల్సిన అవసరం లేదని.. బడుల్లో బాంబును గుర్తించలేదని తెలిపారు. అవసరమైన చోట పాఠశాలల అధికారులు తల్లిదండ్రులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు చెప్పారు. ఈ మెయిల్ పంపడానికి ఉపయోగించిన ఐపీ అడ్రస్ సర్వర్ విదేశాల్లో(రష్యా) ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. వీలైనంత త్వరలో నిందితుడి వివరాలు తెలుసుకుంటామని చెబుతున్నారు. బాంబు బెదిరింపు కారణంగా ఢిల్లీలోని వివిధ పాఠశాలల్లో జరగాల్సిన పరీక్షలు నిలిచిపోయాయి. వాయిదా పడిన పరీక్షల షెడ్యూల్‌ని త్వరలో వెల్లడిస్తామని పాఠశాలల యాజమాన్యాలు చెబుతున్నాయి.

# రైతు సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం

## 12సీట్లు గెల్చుకుని కేంద్రంలో నిలుస్తాం

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

మెదక్,మే 1 : రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు అమలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. గొల్ల కుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ గొర్రె లు పంపిణీ చేశారన్నారు. అన్ని వర్గల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించారని వివరించారు. తాను ఎంపీగా కష్టపడి గత నాలుగేళ్లలో అనేక కార్యక్రమాలు చేశానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ప్రజలను మోసం చేసి గెలిచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2009 ఎన్నికల్లో తండాలను గ్రామ పంచాయతీలగా చేస్తామని ప్రకటించి ఎందుకు చేయలేదన్నారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హామీ ఇవ్వకున్నా గిరిజన తండాలను గ్రామా పంచాయతీలుగా ఏర్పాటు చేశారన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి బంగారు తెలంగాణ సాధన కోసం కృషి చేశారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు 12 సీట్లు రావడం ఖాయమన్నారు. గోదావరి నీటిని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ లో నింపి అక్కడి నుంచి సింగూర్ ప్రాజెక్టులో తరలించి జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ రైతులకు సాగునీరు అందించే ప్రణాళిక ఉందన్నారు.

# కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## అభ్యర్థుల ప్రచారంపై నిఘా: కలెక్టర్

జగిత్యాల,మే 1 : రాబోయే పార్లమెంట్ ఎన్నికలను జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నామనీ, ప్రవర్తనా నియామవళి కోసం బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, వీడి యో వ్యూయింగ్ టీంలు ఉంటాయని, ఇవన్నీ జిల్లా స్థాయిలో కూడా ఉంటాయన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దన్నారు. జిల్లాలో అసెంబ్లీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామనీ, అదే స్ఫూర్తితో లోక్‌సభ ఎన్నికలను సైతం ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. జిల్లాలో 18మండలాలు మూడు లోక్‌సభ స్థానాల పరిధిలో ఉన్నాయన్నారు. నిజామాబాద్ పరిధిలో 9, పెద్దపల్లి 5, కరీంనగర్ నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాలు ఉన్నాయన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో సభలకు, సమావేశాలకు అనుమతులు ఇక్కడే ఇచ్చామనీ, కానీ ఇప్పుడు నిజామాబాద్, పెద్దపెల్లి, కరీంనగర్ జిల్లాల్లోనే అనుమతులు ఇస్తారని తెలిపారు. అనుమతులు ఆన్‌లైన్‌లోనే ఉంటాయనీ, వాటికి కావాల్సిన సమాచారం కలెక్టరేట్‌లో ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఓటింగ్ సమయం నాటికి 48 గంటల వరకు ప్రచారం చేసుకునే వీలు ఉంటుందని, ఆ సమయం దాటిన తర్వాత ప్రచారం చేయరాదన్నారు. ఎన్నికల్లో ఓటర్లను తరలించడానికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసుకోరాదనీ, ప్రైవేటు ఆస్తులపై ప్రచారం చేయరాదని, ఒకవేళ చేసిన అ ఇంటి యాజమానిపై ఒప్పంద పత్రం తీసుకోవాలన్నారు. ప్రచారానికి సంబంధించి పాంప్లెట్స్, పోస్టర్లపైన ప్రింటింగ్ ప్రెస్ పేరు, అడ్రస్, ఫోన్ నంబర్‌తో పాటు, వాటిని ఎవరూ అచ్చు వేయించారో వారి పేరు కూడా ఉండాలన్నారు.ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్టును అందరు పాటించాలన్నారు. ప్రతి రాజకీయ నాయకుడు కుల, మతాల పరంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదన్నారు. విమర్శలనేవి పథకాలపై మాత్రమే ఉండాలని, వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు చేయరాదన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు తీయడానికి ప్రత్యేకంగా పోలీసులచే అనుమతి తీసుకోవాలన్నారు. ర్యాలీలు ఒకే రహదారి గుండా కావాలని ఇద్దరు, ముగ్గురు దరఖాస్తు చేసుకుంటే అటువంటి వాటికి ప్రత్యేక సమయాలను కేటాయించి, వారికి అనుమతి ఇస్తారన్నారు. ప్రచారం చేసే సమయంలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు దేవాలయాలు, చర్చీలు, మసీదుల్లో ప్రచారం చేయరాదనీ, ఒక వేళ చేసిన అభ్యర్థులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో డైరీలు, క్యాలెండర్లు, దేవుడి చిత్రపటాలతో ప్రచారం చేయిస్తే నేరం కింద పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన హోర్డింగ్స్ వంటి వాటిని స్థానిక సంస్థల నుంచి అనుమతి తీసుకుని పెట్టుకోవాలన్నారు. వివిధ దినపత్రికలు, చానళ్లలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రకటనలు ఇవ్వరాదన్నారు. అలాగే సామాజిక మాధ్యమాల్లో కూడా ప్రచారం చేయరాదన్నారు. ప్రచారాలకు సంబంధించి పెయిడ్ ఆర్టికల్‌ను పరిశీలిస్తున్నామని అన్నారు.

# అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్‌పై చర్యలు ఏవీ

## ఇసి నిషేధంపై తీవ్రంగా స్పందించిన కెసిఆర్

మహబూబాబాద్, మే 1 : అడ్డగోలు మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి మీద నిషేధం పెట్టలేదు.. కానీ నా మీద ఈసీ నిషేధం విధించింది అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధ్వజమెత్తారు. 48 గంటలు నా ఎన్నికల ప్రచారంపై నిషేధం విధిస్తే.. దాదాపు 96 గంటల పాటు లక్షలాది బీఆర్ఎస్ కార్యకర్తలు అవిశ్రాంతంగా పని చేస్తారు అని కేసీఆర్ తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేసీఆర్ బస్సు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్‌లో కేసీఆర్ ప్రసంగించారు. ఇవాళ ఈసీ నా మీద నిషేధం విధించింది. 48 గంటల పాటు కేసీఆర్ ప్రచారం చేయొద్దని ఆదేశించింది.
ఇదే రేవంత్ రెడ్డి నీ పేగులు మెడలు వేసుకుంటా.. నీ గుడ్లు పీకుతా అని అడ్డగోలు మాటలు మాట్లాడితే రేవంత్ రెడ్డి మీద నిషేధం పెట్టలేదు. కానీ నా మీద నిషేధం పెట్టింది. ఈ 48 గంటలు నా ప్రచారాన్ని నిషేధిస్తే.. దాదాపు 96 గంటలు లక్షలాది బీఆర్ఎస్ కార్యకర్తలు అవిశ్రాంతంగా పని చేస్తారు. కాంగ్రెస్ దుష్ట పరిపాలనకు అనేక మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. చొప్పదండి నియోజకవర్గంలో 15 రోజుల నుంచి వడ్లు కొనకపోతే తట్టుకోలేక వడ్లు ఆరబెడుతూ ఓ రైతు అక్కడనే గుండె ఆగిపోయి చనిపోయాడు. ఈ రోజు కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించి, ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసింది. ఈ ఎన్నికల్లో వారే గెలిస్తే మళ్లీ మోసం చేస్తారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. మీ తరపున ఉన్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి అని కేసీఆర్ కోరారు. పార్లమెంట్ ఎన్నికలు తరుణంలో మీ అందరు కూడా ఇంత ఆవేశపూరితంగా ఇక్కడిక రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ రోజు ఎక్కువ టైం లేదు నాకు. ఈసీ నా మీద నిషేధం పెట్టింది. మహబూబాబాద్ అభివృద్ధి చెందాలని, మనందరం కూడా ఆలోచన చేసి రాష్ట్రంలో మారుమూల ప్రాంతమైన దీన్ని జిల్లాగా ఏర్పాటు చేసుకున్నాం. ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లాను రద్దు చేస్తామని చెబుతుంది. మహబూబాబాద్ జిల్లా ఉండాల్నా..? పోవాల్నా..? మహబూబాబాద్ జిల్లా ఉండాలంటే, ఈ ముఖ్యమంత్రి మెడలు వంచాలంటే ఇక్కడ మాలోత్ కవిత గెలవాలి. మహబూబాబాద్ జిల్లాను కేసీఆర్ ఏర్పాటు చేసిండు.. మరి ఉండాల్నా..? ఊడిపోవాల్నా..? జిల్లా ఉండాలంటే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి.. మాలోత్ కవిత గెలవాలి అని కేసీఆర్ సూచించారు. మ ఏరియాలో తాగునీరు వచ్చేది కాదు. కాంగ్రెస్ 59 ఏండ్ల పాలనలో ఎస్సారెస్పీ స్టేజ్ 2 అని చెప్పి ఎన్నడూ నీళ్లు తీసుకురాలేదు. కాళేశ్వరం కట్టిన తర్వాత నేను చాలా కష్టపడి స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వెన్నవరం కాల్వ తవ్వాక నీళ్లు వచ్చాయి. ఈ ఏడాది నీళ్లు రాలేదు. ఏ కారణం చేత, ఎందువల్ల రాలేదో ఆలోచించాలి. కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించి, అడ్డగోలు హామీలిచ్చి రైతుల ఉసురు పోసుకుంటున్నది. రైతుబంధు ఇవ్వలేదు. మహిళలకు రూ. 2500 వచ్చాయా..? తులం బంగారం వచ్చిందా?? ఏది కూడా రాలేదు. కానీ అనేక హామీలు ఇచ్చారు. ఒక్కటే ఒక్క హామీ ఉచిత బస్సు నెరవేరిస్తే, భయంకరంగా ఆటో రిక్షా కార్మికులు రోడ్డున పడ్డారు. ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారు. బతుకులు ఆతగమైపోతున్నాయి. ఒక స్కీం పెడితే మంచిదే కానీ ఆ స్కీం పెట్టినప్పుడు వచ్చే బాధలు, ఇబ్బందులు గమనించి ఆటో రిక్షా కార్మికులకు న్యాయం చేయాలి. ఆ న్యాయం జరిగేదాకా బీఆర్ఎస్ కొట్లాడుతది అని కేసీఆర్ తేల్చిచెప్పారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
2 మే 2024





# కరెంట్ , సాగునీటి పైనే బిఆర్ఎస్ ఆశలు !

లోక్‌సభ ఎన్నికల్లోనూ కెసిఆర్ పాపులర్ పథకాలు మరోమారు ప్రచారాంశం అవుతున్నాయి. రాజకీయ విమర్శలతో పాటు పథకాల పనితీరు ముందుకు వస్తున్నాయి. ఇందులో నిరంతర విద్యుత్, రైతుబంధు, కాళేశ్వరం నీళ్లు అంటూ కెసిఆర్ తన ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఇవే ఓట్లు సాధిస్తాయని, కాంగ్రెస్, బిజెపిలను దెబ్బతీస్తాయన్న ధీమాలో కెసిఆర్ ఉన్నారు. అందుకే ప్రధానంగా 24 గంటలు కరంట్ అందించిన తీరును ఆయన బాగా ముందుకు తెస్తున్నారు. తాను అధికారంలో ఉండగా ఇచ్చిన కరెంట్‌ను ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేకపోతున్నదని కెసిఆర్‌తో పాటు బిఆర్ఎస్ శ్రేణులు బాగా ప్రచారం చేస్తున్నారు. కరెంట్, రైతుబంధు, ధాన్యం కొనుగోళ్లతో రైతులను ఆకట్టుకునేలా ప్రచారం సాగిస్తున్నారు. గతంలో ఎండాకాలంలో ఊరూరా కరెంట్ ఇచ్చిన విషయాన్ని బాగా ఫోకస్ చేస్తురు. ఇప్పటికే ట్రాన్స్‌కో కూడా ఎక్కడా లోటుపాట్లు లేకుండా విద్యుత్ సరఫరాలో ముందున్నది. ప్రధానంగా ఈ నాలుగు మాసాల్లో కాంగ్రెస్ కూడా విద్యుత్ సమస్యను అధిగమించి పనిచేస్తోంది. గతంలో ఇచ్చిన మాదిరిగానే సరఫరా చేస్తున్నారు. అయితే దానిని కాదని కెసిఆర్ కరెంట్ కోతలు అంటూ ఈ మధ్య ట్వీట్లు చేస్తున్నారు. ఎందుకంటే కరెంట్ వెతలతో నానా కష్టాలు పడ్డ సామాన్యులకు, రైతులకు, పారిశ్రామికవేత్తలకు నిరంతర విద్యుత్ అలవాటయ్యింది. కరెంట్ లేదు..రాదు అన్న ఆలోచన లేకుండా చేసిన ఘనత కెసిఆర్‌దే. తెలంగాణ ఏర్పడ్డ తరవాత సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని నిరంతర విద్యుత్‌కు పెద్దపీట వేశారనే చెప్పాలి. ఇలాంటి నిర్ణయాలతో తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు పడ్డాయి. అందుకే కరెంట్ కోతలు, ధాన్యం కొనుగోళ్లు, సాగు,తాగునీటి సమస్యలను ప్రధానంగా తమ ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. ఇప్పుడు ఈ విషయాల్లో కాంగ్రెస్‌ను దోషిగా నిలబెట్టాలని చూస్తున్నారు. అలాగే ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు పాలనా వికేంద్రీకరణలో ఇదో మైలురాయిగా కెసిఆర్ చెబుతున్నారు. జిల్లాలను మారుస్తామని సిఎం రేవంత్ గతంలోనే ప్రకటించారు. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాలో చేశారు. అయితే అడ్డదిడ్డంగా జిల్లాల ఏర్పాటు జరిగిందని అసెంబ్లీ సాక్షిగా సాఇఎం రేవంత్ ప్రస్తావించారు. అందుకే కాంగ్రెస్‌పై ఎదురుదాడికి అవసరమైన ఎజెండాను ఎత్తుకున్నారు. ప్రధానంగా కెసిఆర్ ఇప్పుడు రైతుల ఎజెండాను భుజానకి ఎత్తుకున్నారు. రైతుబంధుతో పాపులర్ అయిన కెసిఆర్ ఇప్పుడు వారినే నమ్ముకున్నారు. అలాగే వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారినే ఓటు బ్యాంక్‌గా గ్రహించారు. ఇందులో భాగంగానే భారతదేశంలోనే గొప్ప రైతులు, ధనవంతులైన రైతులు, ధనవంతులైన యాదవులు ఎక్కడ ఉన్నారంటే.. తెలంగాణ రాష్ట్రంలోనే అని చెప్పుకునేలా చేశానని అంటులన్నారు. దళితులు, గిరిజనుల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. దళితబంధు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీస్తున్నారు. దేశంలోనే అతి ఎక్కువ సమయంలో ఆర్థికప్రగతి సాధించాం.. అతికొద్ది సమయంలోనే ఇవన్నీ సాధించుకున్నాం. మిషన్ భగీరథ..కాళేశ్వరం ప్రాజెక్ట్.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం..ఇవన్నీ కూడా కెసిఆర్ కలల ప్రాజెక్టులు. నీళ్లు,నిధులు నియామకాలు అన్న స్లోగన్‌తో ఉద్యమాన్ని గమ్యం చేరేలా చేసి...అధికారం చేపట్టిన తరవాత ఇలాంటి పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెల్లామని చెబుతున్నారు. ప్రస్తుతం అమలవుతున్న వాటిలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ముఖ్యమైనవి. వీటిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేక చతికిల పడిందని అన్నారు. ఇక రెండు పడకగదుల ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం శరవేగంగా సాగుతున్నట్లుగా నాటి ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎక్కడా లబ్ధిదారులకు అవి అందలేదు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో గతంలో మునుపెన్నడూ జరగని పనులు జరిగాయని ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందజేసే మిషన్ భగీరథ, చెరువులను పునరుద్ధరించి వాటిలో పుష్కలంగా నీళ్లు ఉండేటట్టు చూసే మిషన్ కాకతీయ, రెండు పడక గదుల ఇళ్లు, 36లక్షల మందికి ఆసరా పథకం కింద పెన్షన్లు అందజేత వంటి వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం సమ-ర్థంగా చేపట్టిందని మాజీమంత్రిలు కూడా అంటున్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటివి పేదలకు వరంగా నిలిచాయని, తులం బంగారం జోడించి ఇస్తామన్నా ఇవ్వడం లేదన్నారు. అన్నింటికి మించి హరితహారం కార్యక్రమం తెలంగాణకు పెద్ద అసెట్ అయ్యిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. మొక్కల పెంపకం పెద్ద ఉద్యమంగా సాగింది. నిరంతర విద్యుత్,నీటి సరఫరా, ఎరువులు విత్తనాలు అందచేత, పెట్టుబడి సాయం కింద ఎకరాకు 8వేలు అందచేసే కార్యక్రమం, రైతులకు బీమా పథకం..ఇవన్నీ కూడా అద్భుతాలు గానే చూడాలన్నారు. కెజి టూ పిజిలో భాగంగా గురుకులాల ఏర్పాటు కూడా ఓ విప్లవాత్మకమైన మలుపుగా చెప్పుకోవాలి. పేదలకు ఉచిత విద్యను అందించే క్రమంలో ఇదో అపురూపమైన ఘట్టంగా చెప్పుకోవాలి. చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే మొండి ధైర్యం కెసిఆర్‌దని నిరూపించారని అన్నారు. తను చేపట్టిన పని విజయవంతంగా పూర్తి చేయడమే తప్ప వెనుదిరిగి చూడని ధృడచిత్తం కెసిఆర్‌కే సొందం. ఈ ఎంపి ఎన్నికల్లో కనీసం 12సీట్లు గెలవాలి ఢిల్లీలో పాగా వేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు.

# ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ కోసం పోరాడుతా

### తెచ్చుకున్న తెలంగాణను ఆగం కానివ్వను

### కాంగ్రెస్, బిజెపిల తీరుపై మండిపడ్డ కెసిఆర్

మహబూబాబాద్,మే 1 : తెలంగాణ ప్రజలను కాపాడాలని, రాష్ట్రాన్ని ఆగం కానివొద్దని పోరాటం చేస్తున్నాను అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. నా ప్రాణం ఉన్నంత వరకు ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణకు అన్యాయం జరగనివ్వను అని హామీ ఇస్తున్నా అని కేసీఆర్ తేల్చిచెప్పారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేసీఆర్ బస్సు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ లో కేసీఆర్ ప్రసంగించారు. ఈ దేశంలో నరేంద్ర మోదీ ఏమన్న పని చేసిండా..? అంటే ఏం లేదు. రూ. 15 లక్షలు ఇస్తామన్నాడు.. వచ్చాయా?? బేటీ పడావో బేటీ బచావో, అమృత్ కాల్, మన్ను కాల్.. మషానం కాల్ అన్ని నినాదలే తప్ప ఏ ఒక్క పని జరగలేదు. నరేంద్ర మోదీ గోదావరిని ఎత్తుకుని పోతా అంటే సీఎం నోరు మూసుకుని ఉన్నాడు. ఇప్పటికే కృష్ణా నదిని కేఆర్‌ఎంబీకి అప్పజెప్పారు. ఇవాళ ఖమ్మం పట్టణంలో మురికి నీళ్లు వస్తున్నాయి. మహబూబాబాద్ నియోజకవర్గంలో డోర్నకల్, నర్సంపేటలో భయంకరంగా మంచినీళ్ల సమస్య వస్తుంది. ఎనిమిదేండ్ల పాటు మంచిగా ఉన్న కరెంట్ ఎక్కడ..? భగీరథ ఎక్కడ పోయిందని ఆలోచించాలి. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో గిరిజనులను గౌరవించలేదు. కానీ బీఆర్ఎస్ హయాంలో బంజారా భవన్, సేవాలాల్ భవన్ కట్టుకున్నాం. పది శాతం రిజర్వేషన్లు పెట్టుకున్నాం. గిరిజన తండాలన్నీ జీపీలు చేశాం. కాబట్టి గిరిజన బిడ్డలు మీ యొక్క ప్రతాపం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చూపించాలి అని కేసీఆర్ కోరారు. నా ప్రాణం ఉన్నంత వరకు ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణకు అన్యాయం జరగనివ్వను అని హామీ ఇస్తున్నా. ఎన్నికల కమిషన్ నిషేధం వల్ల ఎక్కువ మాట్లాడలేకపోతున్నాను. మాలోత్ కవిత మచ్చ లేని మనిషి.. గత ఐదేండ్లు ఎంపీగా బ్రహ్మాండంగా పని చేసింది. ఈ సారి కూడా అవకాశం ఇస్తే తెలంగాణ హక్కులు కాపాడేందుకు, నిధులు రాబట్టేందుకు, తెలంగాణను ముందుకు తీసుకుపోవడానికి మీ సేవకురాలిగా పని చేస్తది. ప్రతి క్షణం ప్రజల కోసం.. ప్రతి క్షణం ప్రగతి కోసం.. ప్రతి మాట ప్రజల కోసం.. ప్రతి అడుగు ప్రజల కోసం అన్నవిధంగా బీఆర్ఎస్ పని చేస్తుందని కేసీఆర్ పేర్కొన్నారు.

# ఎన్నికల ఖర్చులపై ప్రత్యేక దృష్టి

### అభ్యర్థులను వెన్నాడుతున్న పరిశీలకులు

### డబ్బు రవాణాపైనా డేగకన్ను

హైదరాబాద్,మే 1 : గతంకన్నా భిన్నంగా ఇప్పుడు జిల్లాల్లో అధికారులు నిఘా కట్టుదిట్టం చేశారు. ప్రధానంగా ఎన్నికల ఖర్చుపై ప్రత్యేక దృష్టి సారించారు. నగదు ప్రవాహంపై ఆరా తీస్తున్నారు. తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. అలాగే అభ్యర్థుల ప్రచారం, నగదు వ్యవహారాలపై ఎన్నికల ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. ఎప్పటికప్పుడు జిల్లాలకు, అక్కడి నుంచి రాష్టానికి నివేదికలు వెళుతున్నాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోటీ చేస్తున్న అభ్యర్థి రూ.80లక్షలకు మించి ఖర్చు చేయడానికి వీలు లేదు. ఈ నేపథ్యంలో నిత్యం నిఘా ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి ఖర్చు వివరాలపై ఈసారి ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించింది. డబ్బు చేరవేతపై గట్టి నిఘా పెట్టామని ఎన్నికల అధికారులు కూడా చెప్పారు. రషీదులు, రుజువులు దగ్గర పెట్టుకోవాలని సూచించారు. విధించిన పరిమితికి మించి ఖర్చు పెడితే చర్యలు తీసుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు అభ్యర్థుల లెక్కలు తప్పుగా చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రత్యేక బృందాల ద్వారా ర్యాలీలు, బహిరంగ సభలతోపాటు ఇతర కార్యక్రమాలను వీడియో ద్వారా చిత్రీకరించనున్నారు. ర్యాలీలు, సభల్లో ఎమ్మెల్యే ఫొటోలు వాడితే ఆ సభకు అయ్యే ఖర్చును అభ్యర్థి ఖాతాలోనే లెక్కిస్తారు. ప్రచారానికి సంబంధించిన వివరాలను నమోదు చేసేందుకు ఎన్నికల అధికారులు ఎంపి అభ్యర్థులకు ప్రత్యేక రిజిష్టర్‌ను అందజేస్తున్నారు. ఈ రిజిష్టర్‌లో అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చు వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. సామాన్య పౌరులు తమతో రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లవద్దని, అంతకు మించి తరలిస్తే వాటిని సీజ్ చేసి ఆ దాయపు పన్నుల శాఖకు అప్పగించనున్నారు. నగదుకు సంబంధించిన రశీదు, ధ్రువ పత్రాలను చూపించాల్సి ఉంటుంది. కాగా జీరో అకౌంట్స్ ఖాతాలతోపాటు, బ్యాంకుల లావాదేవీలపై కూడా అధికారులు కన్నేశారు. అనుమానిత వ్యక్తులపై కూడా నిఘా ఉంచేందుకు ప్రజలతో భాగ్యస్వామ్యం అవుతున్నారు. సమాచార వ్యవస్థను మరింత పెంచుకుంటున్నారు. ఇందులో భాగంగా వరుసగా గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. గతంలో నిర్వహించిన ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలకు జియో ట్యాగింగ్ లేదు. కాని ఈసారి నూతనంగా ప్రతీ పోలింగ్‌స్టేషన్‌ను జియో ట్యాగింగ్‌తో అనుసంధానం చేస్తున్నారు. ప్రస్తుతం అత్యధునిక సాంకేతికతతో కూడిన జియో ట్యాగింగ్ సిస్టమ్‌ను పోలీస్ యంత్రాంగం వినియోగిస్తోంది.

# నిరంతర విద్యుత్ ఘనత కెసిఆర్‌దే

### సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత

### ఢిల్లీలో పాగా వేయాలంటే టిఆర్ఎస్ గెలవాలి

నిజామాబాద్,మే 1 : తెలంగాణలో నిరంతరంగా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందించిన ఘనత నాటి సిఎం కెసిఆర్ మాత్రమేనని మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఇప్పుడు దానిని సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. నిరంతరం కోతలు విధిస్తున్న ఘటనలు కోకొల్లలని, గ్రామాలకు వెళితే ప్రజలే చెబుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర విద్యుత్‌ను సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. అలాగే గతంలో కెసిఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను, రైతు కార్యక్రమాలను అమలు చేసిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేసారని అన్నారు. రైతులకు ఎకరానికి రూ.10 వేల పెట్టుబడి, అందించి పారదర్శకంగా నిలిచే పాలన అందించారని అన్నారు. రైతులు ఏవిధంగా మరణించినా రూ, 5 లక్షల బీమా అందిస్తోంది కేసీఆరే నన్నారు. రైతులకు రూ. లక్ష లోపు రుణాలను మాఫీ చేశామన్నారు. మిషన్ కాకతీయలో చెరువులను అభివృద్ధి పరచారన్నారు. చెరువులకు నీళ్లు కావాల్నా.. రైతుబీమా కావాలన్నా.. కెసిఆర్ కారణమని తెలిసిపోయిందన్నారు. ఎంపి ఎన్నికల్లో కనీసం 12సీట్లు గెలవడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఓవైపు సంక్షమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధిలోనూ అగ్రగామిగా రాష్టాన్ని నిలుపుకున్నామని అన్నారు. ప్రజలు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మరోమారు కారుగుర్తుపై ఓటు వేయాలన్నారు. ఇకపోతే అన్ని వర్గాల వారికి చేయూత నందిస్తున్న కారణంగా కేసీఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.దేశంలోనే అభివృద్ధి పరంగా కేసీఆర్ తెలంగాణ రాష్టాన్ని నంబర్‌వన్ స్థానంలో నిలిపి ఉత్తమ సీఎంగా గుర్తింపు పొందారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వృద్ధులకు వెయ్యి, వికలాంగులకు రూ.1500 పింఛన్లు అందించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. తెలంగాణలో మరింత అభివృద్ధి జరుగాలంటే టీఆర్ఎస్ పార్టీ ఎంపిలను గెలిపించుకోవాలని ఆయన కోరారు. నిజామబాద్‌లో తమ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అత్యధిక మెజార్టీతో గెలుస్తారని అన్నారు.

# జగన్ పాలన నుంచి విముక్తే నా లక్ష్యం

### కూటమి ప్రభుత్వంతో బంగారబాట వేస్తాం

### మళ్లీ అధికారంలోకి వస్తే ఉన్న భూములు లాక్కుంటారు

### మండిపేట ప్రచారంలో జనసేనాని పవన్ కళ్యాణ్

అంబేద్కర్ కోనసీమ,మే1 : మన అభిమాన హీరో చిరంజీవినే అవమానించిన జగన్ ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. జగన్ దుర్మార్గ పాలన నుంచి ఏపీకి విముక్తి కల్పించాలన్నదే తన బలమైన లక్ష్యమని జనసేన పవన్‌కల్యాణ్ అన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండపేటలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం చేసే రైతు నష్టాల్లో ఉన్నాడని.. గంజాయి పండించే వైకాపా నేతలు లాభాల్లో ఉన్నారని వ్యాఖ్యానించారు. ద్వారంపూడి కుటుంబం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. దశాబ్దం నుంచి తనను చాలా రకాలుగా ఇబ్బందిపెట్టారని.. ప్రజాసంక్షేమం కోసం ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటానని చెప్పారు. పట్టాదారు పాస్‌పుస్తకాలపై ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఉండాలి. ప్రధానిగా మోదీ ఉన్నందున పాస్‌పోర్టుపై ఆయన ఫొటో లేదే అని అన్నారు. వైకాపాకు ఓటు వేస్తే ప్రజల ఆస్తులు గాలిలో దీపమే. మన ఆస్తి పత్రాలపై జగన్ హక్కు ఏంటని నిలదీయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గంజాయి గూండాలను ఉక్కు పాదంతో నలిపేస్తాం. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తాం. వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందిస్తాం. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తాం. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తాం. దళారుల దోపిడీ అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు చేపడతాం. సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాం. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను పంచాయతీలకే కేటాయిస్తాం. ప్రతిపక్షం కూడా లేకుండా కూటమి పార్టీలను గెలిపించాలని పవన్ కోరారు. బుధవారం మండపేట బహిరంగ సభలో జనసేనాని మాట్లాడుతూ... ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తామని.. రైతాంగానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు నేరుగా పంచాయతీలకు కేటాయిస్తామన్నారు. పోలీస్, రెవిన్యూ వ్యవస్థలను ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. జగన్ నాయకత్వంలో ద్వారంపూడి కుటుంబం రాష్ట్ర సంపదను దోచేస్తుందని ఆరోపించారు. 2014లో టీడీపీ, బీజేపీకి జనసేన మద్దతు ఇవ్వటం వల్ల ప్రభుత్వం ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. కులాల్ని దాటి వెళ్ళకపోతే రాష్ట్రం నాశనం అయిపోతుందన్నారు. తోట త్రిమూర్తులు, పిల్లి బోస్‌లు రాజకీయ శత్రువులని.. ఇప్పుడు రాజకీయ అవసరాలు కోసం కలిసిపోయారన్నారు. తోట త్రిమూర్తులు జనసేనలోకి రావటం లేదని స్పష్టం చేశారు. ద్రాక్షారామలో కాపు కళ్యాణమండపం నిర్మాణం చేపడతామని చెప్పి.. స్థలం కాజేసి రెండేళ్లుగా కళ్యాణమండపం నిర్మించలేదన్నారు. ఏపీని జగన్ పాలన నుంచి విముక్తి చేయాలన్నారు. గంజాయి పండించే వైసీపీ నేతలు లాభాల్లో ఉన్నారన్నారు. మూడు వేల మంది కౌలు రైతులు చనిపోయారని.. పంట నష్టం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు 920 కోట్లు నష్టపోయారని తెలిపారు. మండపేట నియోజకవర్గంలో నాలుగు ఇసుక రీచ్‌లు నుంచి జగన్ నెలకు రూ.10 కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. క్లాస్ వార్ అంటున్న జగన్ అందరి



సంపద దోచుకుంటున్నారన్నారు. ధైర్యం లేని సమాజం చచ్చిపోతుందన్నారు. ద్వారంపూడి, తోట త్రిమూర్తులు మండపేటలో ఒక స్కూల్ మూయించివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో ఉంటే ఒక్కొక్కరిని తొక్కి నారతీసేస్తా' అంటూ జనసేన అధినేత పవన్ హెచ్చరించారు.

# అయోధ్యరాముడిని దర్శించుకున్న రాష్ట్రపతి

### ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముర్ము



అయోధ్య,మే1 : అయోధ్యలో కొలువు తీరిన శ్రీరాముడిని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం దర్శించుకున్నారు. ఆ క్రమంలో శ్రీరాముడికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ముర్మ అయోధ్య ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. ఆమెకు యూపీ గవర్నర్ అనందిబెన్ పటేల్, రాష్ట్ర మంత్రి సూర్య ప్రతాప్ షాహి స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా అయోధ్యలోని హనుమాన్ ఘూరీ దేవాలయాన్ని వెళ్లి.. హనుమంతుని దర్శించుకున్నారు. అనంతరం అయోధ్యలోని రామ మందిరానికి వెళ్లారు. సాయంత్రం సూర్య మహా హరతి కార్యక్రమంలో ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. అనంతరం ముర్ము తిరిగి ఢిల్లీకి పయనమయ్యారు. అయితే అయోధ్యకి వెళ్లిన భారత రాష్ట్రపతుల్లో ముర్ము మూడో వారు. అయోధ్యకు వెళ్లిన తొలి రాష్ట్రపతి జ్ఞానీ జైలు సింగ్. 1983లో భారత రాష్ట్రపతిగా జ్ఞానీ జైలు సింగ్.. అయోధ్యకు వెళ్లారు. స్థానిక హనుమాన్ ఘూరీ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక రెండో రాష్ట్రపతి రామనాథ్ కోవింద్. 2021లో ఆయన అయోధ్యలోని రామ్ లల్లాలో రామనాథ్ కోవింద్ సందర్శించుకొని.. ప్రార్థనలు చేశారు. ఇక అయోధ్యను సందర్శించిన మూడో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ. అయితే అయోధ్య నిర్మాణం తరవాత సందర్శించిన వారిలో ముర్ము తొలి రాష్ట్రపతిగా చరిత్ర కెక్కారు.

# వారణాసిలో 13న మోడీ నామినేషన్

### భారీ ర్యాలీ నిర్వహించేలా ఏర్పాట్లు

వారణాసి,మే 1 : ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానం నుంచి ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్నారు. ఆ క్రమంలో ఆయన నామినేషన్ వేసేందుకు ముహుర్తం ఖరారు అయింది. మే 13వ తేదీ ఆయన నామినేషన్ వేయనున్నట్లు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే ఆ రోజు ర్యాలీలో పాల్గొనే ముందు ప్రధాని మోదీ.. కాశీ విశ్వేశ్వరుడుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.అనంతరం ఆయన వారణాసిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. 2014 ఎన్నికల నుంచి వారణాసిలో మోదీ ఎన్నికవుతూ వస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ప్రత్యర్థిగా యూపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. వారణాసి లోక్‌సభ స్థానానికి ఎన్నికల చివరి దశ.. అంటే ఏడో దశలో.. జూన్ 1వ తేదీన పోలింగ్ జరగనుంది. అందుకోసం మే 7వ తేదీన నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ నెల 14వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అందుకు ఒక రోజు ముందు మోదీ నామినేషన్ వేయనున్నారు. ప్రధాని మోదీ నామినేషన్ కోసం ఇప్పటికే పార్టీ రాష్ట్ర యూనిట్‌ను ఏర్పాటు చేసింది.

# ప్రజా సంక్షేమమే జగన్ పాలన లక్ష్యం

### ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత

### చంద్రబాబు, జపనసేనాని గుంటనక్కల్లా వస్తున్నారు

### పార్టీ శ్రేణులకు సజ్జల పిలుపు

అమరావతి,మే1 : ఎన్నికల వేళ గుంటనక్కలు ఏకమవుతున్నాయని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఘాటు విమర్శలు చేశారు. కొత్తగా భ్రమలు కల్పించేందుకు చంద్రబాబు ప్రయత్నాలు సాగిస్తున్నారని సజ్జల ఆరోపించారు. పొత్తులు లేకుంటే పాలిటిక్స్ లేవనే కలర్ ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో తన పాచికలు పారేందుకు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను తిప్పుకొట్టాలని ఆయన క్యాడర్ కు పిలుపునిచ్చారు..తెలుగుదేశం, జనసేన పార్టీని ఉద్దేశించిన ఆయన ఈ కామెంట్స్ చేశారు. ఆర్కెస్ట్రా పెట్టుకొని పగటి వేషగాడిలా, పిట్టలదొరలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లు సక్రమంగా పాలించిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో జగన్‌కు వస్తున్న ఆదరణ కూడా ప్రజల్లో ఆయనకు ఉన్న ఛరిష్మాను సూచిస్తోందని అన్నారు. సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సజ్జల రామకృరెడ్డి మాట్లాడారు. చంద్రబాబు వైఖరిపై సజ్జల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు హయాంలో అమలు చేసిన పథకాలను వైసీపీ రద్దు చేసిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి పథకాలు చంద్రబాబు అమలు చేశారు, వాటిలో ఏం రద్దు చేశామో చెప్పాలన్నారు. అన్నా క్యాంటీన్‌ను, చంద్రన్న కానుకలపై డప్పు కట్టుకోవటం మినహా చేసిందేమీ లేదన్నారు. ప్రజానేత జగన్ మోహన్ రెడ్డి పదేళ్ళపాటు ప్రజల్లో తిరిగారు కాబట్టే ఆయన్ను నమ్మి జనం అధికారం కట్టబెట్టారని సజ్జల అన్నారు. ఎన్నికల్లో మరోమారు ప్రజలు జగన్‌కు మాత్రమే మద్దతు ఇవ్వటం తథ్యమని తెలిపారు. ప్రస్తుత రాజకీయాల్లో చాలా అలర్ట్‌గా ఉండాల్సిన పరిస్థితి ఉందని క్యాడర్‌కు సజ్జల సూచించారు. ఏ మాత్రం ఏమరు పాటుగా ఉన్నా వెన్నుపోట్లు, కత్తిపోట్లు ఉంటాయని అన్నారు. ప్రజలు ఆశలు పెట్టుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ సర్కార్‌ను దెబ్బతీసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసామని,మరోమారు అధికారంలోకి వచ్చి మరింతగా అబివృద్ధి చేస్తామని, అప్పటి వరకు అంతా కలసిపని చేయాలని సజ్జల పిలుపు నిచ్చారు. చరిత్ర కూడా అవకాశం ఇచ్చిందని, వచ్చే ఎన్నికల్లో 175 టార్గెట్‌ను రీచ్ అవ్వటానిక అవసరమైన అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని క్యాడర్‌కు సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి సంక్షేమ పాలన అందించడం జగన్‌కే సాధ్యమయ్యిం దని సజ్జల అన్నారు. జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం ఎవరికీ లేదని, ప్రజలు జగన్ పాలనపై నమ్మకంతో ఉన్నారని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రేణులంతా సమైక్యంగా పని చేసి మరోమారి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. చరిత్రలో ఏ నాయకుడికి రానంత ప్రజాదరణ జగన్‌కు వచ్చిందని అన్నారు. ఈ రాష్ట్రం మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతుందనే నమ్మకంతోనే జగన్‌కు నాయకత్వాన్ని అప్పగించారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ద్వారా ప్రజల్లోకి వెళ్ళి ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసిన ఘనత జగన్‌కు దక్కిందని తెలిపారు. ఇలాంటి పాలన మరలా రావాలనే ప్రజలు ఎదురు చేస్తున్నారని తెలిపారు. మేనిఫెస్టోను అమలు చేశారు, కాబట్టే జగన్ సక్సెస్‌ఫుల్ లీడర్ అయ్యారని అన్నారు. గ్రామ స్థాయి నుంచి అన్ని వర్గాలను కలుపుకొని రెండే రెండు పేజిల్లో మేనిఫెస్టో ఇచ్చి ప్రజల నమ్మకాన్ని దక్కించుకోవటం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. 98.5 శాతం పనులు పూర్తి చాశామని ధీమాగా చెప్పలగలమని, అయితే జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయటం చంద్రబాబుకు సాధ్యం కాదని సజ్జల అభిప్రాయపడ్డారు. అలాగే చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలు నమ్మే స్థితిలో లేరని కూడా అన్నారు.

# ఎన్నికల వేళ సరిహద్దుల్లో అప్రమత్తం

### అసాంఘిక శక్తుల ప్రవేశంపై నిఘా.. నాటుసారా అమ్మకాలపైనా కన్ను

నిజామాబాద్,మే 1 : ఎన్నికల నేపథ్యంలో పోలీసులు జిల్లాలో నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఎన్నికల కార్యకలాపాలపై దృష్టి సారిం చేందుకు ప్రత్యేక నిఘా బృందాలను నియమించారు. ఈ బృందాలు ఎప్పటికప్పుడు జిల్లాను జల్లెడ పడుతున్నాయి. జిల్లాలో సంఘ వ్యతిరేక శక్తులు ప్రవేశించకుండా సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘాను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. జిల్లా మహారాష్ట్ర సరిహద్దును ఆనుకుని ఉన్నందున అన్ని ప్రాంతాల్లో నిఘా పెంచామన్నారు. పరీవాహక ప్రాంతం వెంట కూంబింగ్ ముమ్మరం చేశామని, సంఘ వ్యతిరేక శక్తులు జిల్లాలో ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేయడంతోపాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఎన్నికల్లో మద్యం, నగదు పంపిణీని అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో నాటుసార కేంద్రాలు, బెల్టు దుకాణాలను అరికట్టడంతో పాటు విక్రయాలు జరిపే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఇతరులను కించపరిచేలా మాట్లాడటం, సోషల్ మీడియాలో అభ్యంతకర పోస్టులు పెట్టినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు అక్రమ రవాణాను నివారించేందుకు నిఘా మరింత పెంచారు. ఇందులో భాగంగానే తెలంగాణ, మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న వాంకిడి, సిర్పూర్(టి)తోపాటు ఆసిఫాబాద్, గోలేటి ఎక్స్‌రోడ్, కాగజ్‌నగర్‌లో ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. మహారాష్ట్ర నుంచి అక్రమంగా మద్యం సరఫరా కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే మద్యం తరలిం పుపైనా ఎక్సైజ్ అధికారులు నిఘా పెట్టారు. ఎన్ని కలకు ముందు ఏరులై పారే మద్యం అమ్మకాలు, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాయి. ఇతర ప్రాంతల నుంచి అక్రమంగా మద్యం తరలిపోకుండా ప్రత్యేక తనిఖీలపై సైతం చేపడుతున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
2 మే 2024





# చెన్నైపై పంజాబ్ పంజా

### అదరగొట్టిన రొసో, బెయిర్‌స్టో
### తిప్పేసిన బ్రార్, చాహర్
### 7 వికెట్లతో పంజాబ్ గెలుపు




చెన్నై: ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన పంజాబ్ కింగ్స్.. చెపాక్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు చెక్ పెట్టింది. రిలీ రొసో (23 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43), బెయిర్‌స్టో (30 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 46) బ్యాట్‌తో రాణించగా.. స్పిన్నర్లు హర్‌ప్రీత్ బ్రార్ (2/17), రాహుల్ చాహర్ (2/16) ఒక్క బౌండ్రీ కూడా ఇవ్వకుండా కట్టడి చేయడంతో.. బుధవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 7 వికెట్ల తేడాతో చెన్నైను ఓడించింది. తొలుత చెన్నై 20 ఓవర్లలో 162/7 స్కోరు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ (62), రహానె (29) పోరాటం వృథా అయింది. మిచెల్ (1 నాటౌట్) స్థానంలో వన్‌డౌన్‌లో శివమ్ దూబేను బరిలోకి దించిన వ్యూహం బెడిసికొట్టగా.. ధోనీ (14) ఈ సీజన్‌లో తొలిసారి అవుటయ్యాడు. ఛేదనలో పంజాబ్ 17.5 ఓవర్లలో 163/3 స్కోరు చేసి నెగ్గింది. కర్రాన్ (26 నాటౌట్), శశాంక్ సింగ్ (25 నాటౌట్) రాణించారు. కేవలం 2 బంతులే బౌల్ చేసిన దీపక్ చాహర్ నొప్పితో మైదానం వీడడం కూడా చెన్నైను బలహీన పరిచింది. బ్రార్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' లభించింది.

**ఒత్తిడి లేకుండా..:**

బెయిర్‌స్టో, రొసో దూకుడైన బ్యాటింగ్‌తో పంజాబ్ సునాయాసంగా గెలిచింది. ఛేదనలో తొలి ఓవర్‌లోనే 6,4 బాదిన ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (13) ఎక్కువసేపు క్రీజులో నిలవలేక పోయాడు. కానీ, మరో ఓపెనర్ బెయిర్‌స్టో, రొసో అటాకింగ్ గేమ్‌తో.. పవర్‌ప్లేలో పంజాబ్ 52/1తో నిలిచింది. 7వ ఓవర్‌లో జడేజా బౌలింగ్‌లో రెండు బౌండ్రీలు బాదిన బెయిర్‌స్టో.. అలీ వేసిన ఆ తర్వాతి ఓవర్‌లో 6,4తో బ్యాట్ ఝుళిపించాడు. స్పిన్నర్లు ప్రభావం చూపలేక పోవడంతో.. పేసర్ దూబేకు బంతిని అప్పగించడం ఫలితాన్నిచ్చింది. దూకుడుగా ఆడుతున్న బెయిర్‌స్టోను దూబే క్యాచవుట్ చేయడంతో.. రెండో వికెట్‌కు 64 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కానీ, రొసో.. శశాంక్ సహకారంతో స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. 12వ ఓవర్‌లో శార్దూల్ బౌలింగ్‌లో రొసో 6,4తో 14 పరుగులు రాబట్టినా.. అదే ఓవర్‌లో బౌల్డ్ అయ్యాడు. ఈ దశలో జాగ్రత్తగా ఆడిన శశాంక్, కెప్టెన్ కర్రాన్.. నాలుగో వికెట్‌కు అజేయంగా 50 పరుగులు జోడించడంతో పంజాబ్ మరో 13 బంతులు మిగిలుండగానే గెలుపు గీత దాటింది.

**ఆదుకొన్న రుతురాజ్:**

పంజాబ్ స్పిన్నర్లు హర్‌ప్రీత్, చాహర్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినా.. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అర్ధ శతకంతో చెన్నై పోరాడగలిగే స్కోరు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నైకు ఓపెనర్లు రహానె, రుతురాజ్ తొలి వికెట్‌కు 64 పరుగుల భాగస్వామ్యంతో నిలకడైన ఆరంభాన్నిచ్చారు. అర్ష్‌దీప్ తొలి రెండు ఓవర్లలో గైక్వాడ్ నాలుగు బౌండ్రీలు బాదగా.. కర్రాన్ బౌలింగ్‌లో రహానె హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగాడు. దీంతో పవర్‌ప్లేను చెన్నై 55/0తో మెరుగ్గా ముగించింది. అయితే, మధ్య ఓవర్లలో స్పిన్ మాయాజాలానికి చెన్నై విలవిల్లాడింది. 8వ ఓవర్‌లో రహానెతోపాటు శివమ్ దూబే (0)ను అవుట్ చేసిన బ్రార్ ప్రత్యర్థికి షాకిచ్చాడు. జడేజా (2)ను చాహర్ ఎల్బీగా వెనక్కి పంపాడు. కేవలం 6 పరుగుల తేడాతో 3 కీలక వికెట్లు కోల్పోయిన సీఎస్‌కే 70/3తో కష్టాల్లో పడింది. ఈ దశలో రిజ్వీ (21), గైక్వాడ్ నాలుగో వికెట్‌కు 37 పరుగుల పార్ట్‌నర్‌షిపతో జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశారు. క్రీజులో ఉన్నంతసేపు తడబడిన రిజ్వీని రబాడ వెనక్కి పంపాడు. దాదాపు 11 ఓవర్లపాటు ఒక్క బౌండ్రీ కూడా కొట్టని రుతురాజ్.. 17వ ఓవర్‌లో కర్రాన్ బౌలింగ్‌లో 4,6తో ఫిఫ్టీ పూర్తి చేసుకొన్నాడు. మొయిన్ అలీ (15)తో కలసి 5వ వికెట్‌కు 38 పరుగులు జోడించిన గైక్వాడ్‌ను అర్ష్‌దీప్ బౌల్డ్ చేశాడు. అలీని చాహర్ వెనక్కిపంపినా.. ఆఖరి ఓవర్‌లో ధోనీ 4,6తో టీమ్ స్కోరును 160 మార్క్ దాటించాడు. అయితే, చివరి బంతికి రన్ తీసే క్రమంలో మహీ అవుటయ్యాడు.

**స్కోరుబోర్డు**

చెన్నై: రహానె (సి) రొసో (బి) హర్‌ప్రీత్ 29, రుతురాజ్ (బి) అర్ష్‌దీప్ 62, శివమ్ దూబే (ఎల్బీ) హర్‌ప్రీత్ 0, జడేజా (ఎల్బీ) రాహుల్ చాహర్ 2, సమీర్ రిజ్వీ (సి) హర్షల్ (బి) రబాడ 21, మొయిన్ (బి) రాహుల్ చాహర్ 15, ధోనీ (రనౌట్) 14, మిచెల్ (నాటౌట్) 1, ఎక్స్‌ట్రాలు: 18బీ మొత్తం: 20 ఓవర్లలో 162/7బీ

వికెట్లపతనం: 1-64, 2-65, 3-70, 4-107, 5-145, 6-147, 7-162బీ బౌలింగ్: రబాడ 4-0-23-1, అర్ష్‌దీప్ 4-0-52-1, కర్రాన్ 3-0-37-0, హర్‌పీత్ర్ బ్రార్ 4-0-17-2, రాహుల్ చాహర్ 4-0-16-2, హర్షల్ పటేల్ 1-0-12-0.

పంజాబ్: ప్రభ్‌సిమ్రన్ (సి) రుతురాజ్ (బి) గ్లీసన్ 13, బెయిర్ స్టో (సి) ధోనీ (బి) దూబే 46, రొసో (బి) శార్దూల్ 43, శశాంక్ (నాటౌట్) 25, కర్రాన్ (నాటౌట్) 26, ఎక్స్‌ట్రాలు: 10బీ మొత్తం: 17.5 ఓవర్లలో 163/3బీ వికెట్లపతనం: 1-19, 2-83, 3-113బీ బౌలింగ్: దీపక్ చాహర్ 0.2-0-4-0, శార్దూల్ 3.4-0-48-1, గ్లీసన్ 3.5-0-30-1, ముస్తాఫిజుర్ 4-1-22-0, జడేజా 3-0-22-0, మొయిన్ 2-0-22-0, శివమ్ దూబే 1-0-14-1.

## హెూరాహెూరీకి ఉప్పల్ సిద్ధం

### సన్‌రైజర్స్‌తో రాజస్థాన్ పోరు నేడు

హైదరాబాద్ : ఈ సీజన్ ఐపీఎల్ టేబుల్ టాపర్ రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్)ను సొంతగడ్డపై ఢీకొట్టేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) సన్నద్ధమైంది. గురువారం ఈ రెండు జట్ల మధ్య ఉప్పల్ స్టేడియం వేదికగా హెూరాహెూరీ పోరు ఖాయంగా కనిపిస్తోంది. గత రెండు మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసిన ఎస్‌ఆర్‌హెచ్, వరుస విజయాలతో జోష్‌లో ఉన్న రాయల్స్ జోరుకు బ్రేకులు వేసి, తిరిగి గెలుపుబాట పట్టాలని వ్యూహాలు పన్నుతోంది. బలమైన బ్యాటింగ్ లైనప్ ఉండి కూడా గత రెండు మ్యాచ్‌ల్లో ఛేదనలో విఫలమైన ఎస్‌ఆర్‌హెచ్, ఆ లోపాన్ని అధిగమించేందుకు కసరత్తు చేస్తోంది. మరోవైపు బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ బలంగా ఉన్న రాజస్థాన్ ఈ మ్యాచ్‌లో రిజర్వ్ బెంచ్‌ను పరీక్షించే ఆలోచనలో ఉన్నట్టు కోచ్ కుమార సంగక్కర తెలిపాడు. ఇక, పిచ్ ఛేదన జట్టుకు అనుకూలించే అవకాశాలున్నాయి.




## రింకూను పక్కన పెట్టడం సరికాదు

### మాజీ క్రికెటర్ల విశ్లేషణలు

న్యూఢిల్లీ,మే 1 : టీ20 ప్రపంచకప్ జట్టులోకి రింకూ సింగ్‌కు స్థానం కల్పించకపోవడం అతిపెద్ద షాక్‌గా క్రికెట్ మాజీలు, విశ్లేషకులు భావిస్తున్నారు. ధోనీని తలపించేలా మ్యాచ్‌లకు అద్భుతమైన ఫినిషింగ్‌ను ఇవ్వగల సత్తా అతడి సొంతం. కేవలం 15 అంతర్జాతీయ టీ20లు ఆడిన అతడు 176 స్ట్రయిక్ రేటుతో 356 పరుగులు సాధించాడు. సగటు 89. ఈ సారి ఐపీఎల్ సీజన్‌లో అతడు 82 బంతులు ఆడి 150 స్ట్రైక్ రేటుతో 123 పరుగులు చేశాడు. హార్దిక్, అర్ష్‌దీప్ వంటి వారి ఎంపికకు ఐపీఎల్ ఆటతీరును ప్రామాణికంగా తీసుకోని సెలక్టర్లు.. రింకూ విషయంలో మాత్రం దానిని ఎందుకు తీసుకొన్నారన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. కేకేఆర్ జట్టు బ్యాటింగ్‌లో తగినన్ని అవకాశాలు ఇచ్చి రింకూకు సహకరించలేదని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. 'టీ20ల్లో రింకూ సింగ్ విస్మరించలేని ఆటగాడు. అతడు జట్టులో లేకపోవడం ఆశ్చర్యకరం. ఆరు నెలల క్రితం మనం టీమ్‌ను ఊహించుకొంటే 11 మందిలో తొలుత అతడి పేరే ఉండేది. యశస్వితో కలిసి అతడు ఆడతాడని అనుకొన్నాం. ఇటీవల రింకూ ఫామ్‌నే సెలక్టర్లు చూశారు. కోల్‌కతా అతడికి తగినన్ని బ్యాటింగ్ అవకాశాలు ఇవ్వలేదు. అది అతడి ఎంపికపై ప్రభావం చూపింది. రింకూ-దూబే మధ్య షూటౌట్ వంటి పరిస్థితులు నెలకొన్నాయి. సెలక్టర్లు శివం వైపు మొగ్గారు. జట్టులో ఆల్‌రౌండర్లు లేకపోవడం కూడా రింకూ ఎంపికపై ప్రభావం చూపింది. జడేజా టీ20ల్లో పెద్ద ఆల్‌రౌండర్ కాదు. టాప్-6లో హార్దిక్ పాండ్యా కొద్దిగా బౌలింగ్ చేస్తాడు. ఇక లెఎ÷-టార్మ్ స్పిన్‌న్లంల్గ÷న జడ్డూ, అక్షర్ ఇద్దరూ ఒకేసారి జట్టులో ఉండే పరిస్థితి లేదు. దీంతో టాప్ సిక్స్‌లో సరిగ్గా బౌలింగ్ చేసే ఆల్‌రౌండర్ కరవయ్యాడు. రింకూ బౌలర్ కాదు. దీంతో అతడు బలయ్యాడు. ప్రపంచకప్‌లో ఆడే అవకాశం ఈ సారి మిస్ అయితే.. తర్వాత వస్తుందిలే అనుకొంటారు.. కానీ, ఎప్పటికీ రాదు. కావాలంటే వీవీఎస్ లక్ష్మణ్‌ను అడగండి. జట్టులో లెఫ్ట్‌హ్యాండర్ల సంఖ్య పెరగడం కూడా రింకూను ట్రావెల్ రిజర్వ్‌కు పరిమితం చేయడానికి కారణం కావచ్చు. రోహిత్, కోహ్లీతో ఇన్నింగ్స్ ఓపెన్ చేయించినా. తర్వాత సూర్యకుమార్‌ను తప్పితే.. దూబె,పంత్,రింకూ లెఫ్ట్‌హ్యాండ్లంల్గ÷పోతారు. దీంతో జట్టు కూర్పు కోసం కూడా అతడిని పక్కన పెట్టి ఉండొచ్చు' అని చోప్రా విశ్లేషించాడు. ఈ ఏడాది జనవరి వరకు రెండు అర్ధశతకాలతో 176 స్ట్రైక్ రేటుతో పరుగుల చేసిన వ్యక్తికి టీ20 ప్రపంచకప్ జట్టులో స్థానం ఇవ్వకపోవడం అన్యాయమని మాజీ క్రికెటర్ శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు. అసలు జట్టు ఎంపిక వెనుక ఉన్న హేతుబద్ధతను ఆయన ప్రశ్నించారు. 'ఈ ఎంపికపై నేను సంతోషంగా లేను. రింకూ గురించి ప్రపంచం మొత్తం మాట్లాడుకుంటోంది. అవకాశం వచ్చిన ప్రతిసారీ నిరూపించు కొన్నాడు. అలాంటి వ్యక్తిని జట్టు నుంచి ఎలా డ్రాప్ చేస్తారు. మీరు ఎవరిని తప్పించినా నాకు ఏమీ అనిపించదు.. కానీ, రింకూని మాత్రం జట్టులోకి తీసుకోవాల్సిందే. అవసరమైతే యశస్వీని పక్కనపెట్టినా ఇబ్బంది లేదు. రింకూ దక్షిణాఫ్రికాలో విజయాలను అందించే ఇన్నింగ్స్‌లు ఆడాడు. అఎ÷-గానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒంటిచేత్తో జట్టును ఆదుకొన్నాడు. టీమ్‌కు అవసరమైన ప్రతిసారీ పూర్తి స్థాయిలో ఆడాడు. ఇదో చెత్త సెలక్షన్. మీకు (సెలక్టర్లను ఉద్దేశించి) అసలు నలుగురు స్పిన్నర్లు ఎందుకు..? వీరంతా ఆడాల్సిందేనా..? ఎవరో కొందరిని సంతోష పెట్టడానికి జట్టును ఎంపిక చేశారు. ఈ క్రమంలో రింకూను బలిపశువుగా మార్చారు' అని శ్రీకాంత్ తీవ్రంగా ప్రశ్నించారు.

## బరువు తగ్గేందుకు పంత్ కఠోర శ్రమ

### నోటిని కట్టేసుకుని కసరత్తులు

న్యూఢిల్లీ,మే 1 : రోడ్డు ప్రమాదం జరిగిన దాదాపు 15 నెలల తర్వాత భారత స్టార్ ఆటగాడు రిషభ్ పంత్ మైదానంలోకి అడుగు పెట్టాడు. అందుకోసం తీవ్రంగా శ్రమించాడు. ఫిట్‌నెస్ సాధించడానికి, బరువును తగ్గించుకోవడానికి దాదాపు నాలుగు నెలలపాటు 'నోరు'ను కట్టడి చేసుకున్నాడు. ఐపీఎల్ 17వ సీజన్‌లో అదరగొట్టేస్తున్న అతడు టీ20 ప్రపంచ కప్ జట్టులోకి అడుగు పెట్టాడు. ఆహార నియమాలపై రిషభ్ పంత్ కఠినంగా ఉన్నట్లు అతడి డైట్‌లో భాగస్వాములైన వర్గాలు వెల్లడించాయి. ఫ్రైడ్ చికెన్, రసమలై, బిర్యానీకి దూరంగా ఉన్నాడట. అయితే, చిల్లీ చికెన్‌ను కేవలం 5 ఎంఎల్ ఆలివ్ ఆయిల్‌తో తయారు చేసుకుని తిన్నాడట. ప్రమాదానికి ముందు కాస్త బొద్దుగా ఉండే పంత్‌ను ఇప్పుడు చూస్తే చాలా వ్యత్యాసం కనిపిస్తుందని మాజీ క్రికెటర్లూ ప్రశంసలు కురిపించారు. 'కేలరీలను తగ్గించుకునేందుకు పంత్ చాలా కష్టపడ్డాడు. అతడి శరీరం 1400 కేలరీలను కోరుకుంటే.. వెయ్యి మాత్రమే ఇచ్చేవాడు. మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించడానికి అవసరమైన కసరత్తులు ప్రారంభించిన తర్వాత డైట్ మరింత కఠినతరం చేశాడు. కుడి కాలు గాయం నుంచి కోలుకుని బలంగా మారేందుకు శ్రమించాడు. పంత్ తన ఆహారం విభిన్నంగా ఉండాలని కోరుకుంటాడు. అందుకోసమే, ఎన్సీఏ పర్యవేక్షణలో ఉంటూనే బెంగళూరు ఓ రెంట్ హౌస్‌కు మారిపోయాడు. హోటల్ ఫుడ్ కంటే ఇంట్లో తయారు చేసిన ఆహారానికే ప్రాధాన్యం ఇచ్చాడు. కేవలం ఐదు ఎంఎల్ ఆలివ్ ఆయిల్‌తోనే తన వంటను చేయించుకొనేవాడు. అన్ని రకాల ఫుడ్‌ను వదిలేసినప్పటికీ చిల్లీ చికెన్‌ను మాత్రం తినేందుకు మొగ్గు చూపాడు. చాలా తక్కువ ఆయిల్‌తోనే ఆహారాన్ని తయారు చేయించుకొని తినేవాడు. అతడికి బెండకాయ కూరంటే చాలా ఇష్టం. సమయానికి నిద్రకు ఉపక్రమించేవాడు. టీవీ, ఫోన్, ఇతర గ్యా÷-జెట్స్‌ను రాత్రి 11 గంటలకల్లా పక్కన పెట్టేసేవాడు. ఎలాంటి ఆటంకం లేకుండా కనీసం 8 గంటల నిద్ర పోయేవాడు. ఉదయం కఠినమైన శిక్షణ కోసం సిద్ధంగా ఉండేవాడు. ఇలా చేయడం వల్ల కేవలం నాలుగు నెలల వ్యవధిలో 16 కేజీల వరకు బరువు తగ్గాడు' అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.

CINEMA

గురువారం
2 మే 2024

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News





## పెద్ద ఛానల్ ఓనర్ రూమ్ బుక్ చేస్తానన్నాడు: వరలక్ష్మి శరత్‌కుమార్


2018 నుంచి మీటూ ఉద్యమం ఊపందుకుంది. అదే సమయంలో అన్ని సినీపరిశ్రమల్లో నటీమణులు తమకు ఎదురైన వేధింపుల గురించి ఓపెనయ్యారు. వరలక్ష్మి శరత్ కుమార్ తనకు ఎదురైన వేధింపుల గురించి ఎంతో ధైర్యంగా మీటూ వేధికగా తన గళం విప్పారు. సౌత్ సినీపరిశ్రమ నుంచి ధైర్యంగా మొదటిసారి మీటూ వేదికకు వచ్చిన నటిగా వరలక్ష్మి పేరు ప్రముఖంగా హైలైట్ అయింది. ఒక పెద్ద మీడియా చానెల్ అధినేత తనతో తప్పుగా వ్యవహరించారని అప్పట్లో వరలక్ష్మి ఆరోపించారు. అంతేకాదు.. అతడిపై పోలీస్ కేసు కూడా ఫైల్ చేసారు. ఇప్పుడు మరోసారి ఇదే విషయాన్ని ప్రముఖ తెలుగు యూట్యూబ్ చానెల్ హెూస్ట్, జర్నలిస్ట్ ప్రభుతో మాట్లాడుతూ మరోసారి స్పష్టంగా తన విషయంలో జరిగిన నాటి సంగతిని రివీల్ చేసారు. ఒక ప్రాజెక్ట్ విషయమై మాట్లాడేందుకు పెద్ద చానెల్ యజమాని తన ఇంటికి వచ్చారని, ఆ తర్వాత ప్రాజెక్ట్ గురించి అంతా బాగానే మాట్లాడుకున్నామని వరలక్ష్మి తెలిపారు. అతడు వెళ్లేటప్పుడు నెక్స్ట్ ఎప్పుడు కలుద్దాం? అని అడిగాడు. దేనికోసం అని ప్రశ్నించాను... ఫర్‌దర్ (ఇతర) విషయాలు మాట్లాడటానికి కలుద్దామని అన్నాడు.. మీరు బ్యాడ్ మూడ్ లో ఉన్నారు.. తర్వాత మాట్లాడతాను అని అతడు అన్నారు. రూమ్ బుక్ చేస్తానని కూడా అన్నాడు.. అని వరలక్ష్మి తెలిపారు. అతడు నా ఇంటికే వచ్చి ఇలా అన్నాడు. అందుకే వెంటనే నేను కేస్ ఫైల్ చేసాను. నా ఇంటికే వచ్చి అంత పెద్ద ఫ్యామిలీ అమ్మాయితోనే ఇలా ప్రవర్తించాడు. సాధారణ అమ్మాయిలతో అతడు ఎలా ప్రవర్తిస్తున్నాడో అనిపించింది. అందుకే వెంటనే నేను నడిపిస్తున్న %-%సేవ్ శక్తి%-% అనే ఎన్జీవో ద్వారా అతడిపై కేస్ ఫైల్ చేసాను అని వరలక్ష్మి నాటి విషయాన్ని స్పష్టంగా వెల్లడించారు. శరత్ కుమార్ అంత పెద్ద నటుడి కుమార్తెకే ఇలా జరిగింది? అంటే ఇతర నటీమణుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలి... అని హెూస్ట్ వ్యాఖ్యానించగా, తాను ఈ విషయంలో కలత చెందానని వరలక్ష్మి అన్నారు. నటిగా కెరీర్‌లో ఇలాంటివి ఎన్నో ఎదురయ్యాయి. చాలా ప్రాజెక్టులు వదులుకున్నానని వరలక్ష్మి వెల్లడించారు. అయితే ఎన్ని తిరస్కరణలు ఉన్నా కానీ, ఇప్పటికీ వరలక్ష్మి శరత్ కుమార్ కెరీర్ పరంగా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ రంగంలో క్యారెక్టర్ ఉండడమే క్యారెక్టర్ బ్యాడ్ అన్నట్టుగా ప్రచారం జరుగుతుందన్న చర్చా ఆ ఇద్దరి మధ్యా సాగింది.

## అందాల జలకన్య

కన్నడ మూవీ శంకర్ ఐపీఎస్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ కేథరిన్ తెర్సా. ఈ అమ్మడు కన్నడం తో పాటు తెలుగు మరియు తమిళం భాషల్లో కూడా సినిమాలు చేసి మంచి గుర్తింపును దక్కించుకుంది. టాలీవుడ్ లో ఎన్నో సినిమాల్లో నటించిన ఈ అమ్మడికి ఇప్పటికి కూడా మంచి క్రేజ్ ఉంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా కూడా ఈ అమ్మడు ఇంకా ఏదో ఒక భాష లో సినిమాలు చేస్తూ కెరీర్ ను నెట్టుకు వస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక హీరోయిన్ పదేళ్ల పాటు సినిమా ఇండస్ట్రీలో కొనసాగడం అంటే మామూలు విషయం కాదు. ఈ అమ్మడి అందమే ఇన్నాళ్ల ఇండస్ట్రీ జర్నీకి కారణం అని చెప్పుకోవచ్చు. రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకునే ఈ అమ్మడు మరోసారి తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈసారి జలకన్య వేషంలో కన్నుల విందు చేసింది. స్విమ్మింగ్ పూల్ లో ఈ అమ్మడు స్విమ్ చేస్తూ కనిపించింది. తడిసిన అందాలతో కేథరిన్ తెర్సా ఫోటోలకు ఇచ్చిన ఫోజ్ లకు కుర్రకారు ఫిదా అవుతున్నారు. మొదటి సినిమాతో పోల్చితే కేథరిన్ ఇప్పుడు ఇంకాస్త అందంగా ఆకర్షణీయంగా తయారు అయ్యిందని, వయసు పెరుగుతున్నా కొద్ది ఈ అమ్మడి అందం పెరగడం విడ్డూరంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

ఈ అమ్మడి సినిమాల విషయానికి వస్తే... తెలుగు లో ఈ మధ్య కాలంలో వరల్డ్ ఫేమస్ లవర్, భళా తందానా, బింబిసార, మాచర్ల నియోజకవర్గం సినిమాలతో పాటు పలు సినిమాల్లో ముఖ్య పాత్రల్లో నటించడంతో పాటు కొన్ని సినిమాల్లో ఐటం సాంగ్స్ ని కూడా చేసింది.





## ఆఫ్టర్ కల్కి అమ్మడు బిజీ అవ్వడం ఫిక్స్..!

బాలీవుడ్ లో ఎంతమంది హీరోయిన్స్ ఉన్నా కొత్తగా ఎంతమంది హీరోయిన్స్ వచ్చినా అక్కడ స్టార్ హీరోయిన్ అందాల భామ దీపికా పదుకొనెకు ఉన్న క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గదు. ప్రియాంక చోప్రా కి ఈక్వల్ రేంజ్ ఇమేజ్ తెచ్చుకున్న దీపికా ఆమె వెళ్లినట్టుగా బాలీవుడ్ ను వదిలి వెళ్లలేదు. అందుకే దీపికాకు ఇప్పటికీ బాలీవుడ్ లో టాప్ ప్లేస్ కొనసాగుతుంది. స్టార్ సినిమాలతో పాటు దీపిక చేసే ప్రయోగాలు కూడా ఆమె ఫాం కొనసాగించేలా చేస్తున్నాయి. అయితే ఇన్నేళ్ల కెరీర్ లో దీపికా తొలిసారి తెలుగు సినిమాకు సైన్ చేసింది. నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో వస్తున్న కల్కి 2898 ఏడి సినిమాలో దీపిక ఫిమేల్ లీడ్ గా చేస్తుంది. దీపిక ని తీసుకోవడంతో కల్కి రేంజ్ మరింత పెరిగింది. సినిమాలో దీపిక పాత్ర ఏంటి అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ కొనసాగుతుంది. అయితే అంతకుముందు తెలుగు ఆఫర్ వస్తే చాలా తేలికగా తీసుకున్న దీపికా ప్రస్తుతం టాలీవుడ్ సినిమాలు నేషనల్ వైడ్ గా చేస్తున్న హడావిడి చూసి కల్కికి సైన్ చేసింది. అదీగాక ఈ సినిమాను 500 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించడం తో హాలీవుడ్ రేంజ్ సినిమా అని ఊహించి ఓకే చెప్పింది. దీపిక పదుకొనె కెరీర్ లో మొదటి తెలుగు సినిమాగా కల్కి వస్తుంది. అయితే ఈ సినిమా హిట్ పడితే మాత్రం దీపికకు తెలుగులో వరుస అవకాశాలు వచ్చే ఛాన్స్ ఉంది. అమ్మడు కూడా తను అడిగినంత రెమ్యునరేషన్ ఇస్తే టాలీవుడ్ లో చేసేందుకు రెడీ అనేస్తుంది. కల్కి సూపర్ హిట్ పడితే దీపికా వరుస తెలుగు సినిమాలు చేసే అవకాశం ఉంటుంది. బాలీవుడ్ సినిమాలే చేసినా తెలుగు ఆడియన్స్ లో కూడా దీపిక ఫ్యాన్స్ ఉన్నారు. కల్కి తో ఆమెను తెలుగు తెర మీద చూసి సర్ ప్రైజ్ అవుతారు. ఆ తర్వాత ఇక్కడ హీరోయిన్ గా కొనసాగితే మాత్రం దీపికాకు టాలీవుడ్ టాప్ చెయిర్ కట్టబెట్టేస్తారని చెప్పొచ్చు. దీపిక ఈ ఇయర్ హృతిక్ రోషన్ ఫైటర్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్ లో కూడా కాంపిటీషన్ పెరిగిపోవడంతో తనకు వచ్చే టాలీవుడ్ ఆఫర్లకు నో చెప్పే ఛాన్స్ లేదు. సో దీపిక రాబోయే కాలంలో తెలుగులో మరిన్ని సినిమాలు చేయాలని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986